# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 06-011-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 275 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సీనియర్ జర్నలిస్ట్ ఆదినారాయణ మృతి

- సంతాపం తెలిపిని ఇరు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు

హైదరాబాద్,సెప్టెంబర్26(నియర్ జర్నలిస్ట్,ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆదినారా యణ మృతి చెందారు. గురువారం ఉదయం అపార్టుమెంట్‌పై వాకింగ్ చేస్తుండగా ఆదినారాయణ ప్రమాదవశాత్తు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు ఆయన్ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

## 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు

హైదరాబాద్,సెప్టెంబర్26((

మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది.



## రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు
# చేయడమే మా కర్తవ్యం

- కులగణన సర్వేను తమ ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్న సీఎం
- కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ ఆలోచన అని వెల్లడి
- 2025 జనగణనలో ఈ కులగణనను పరిగణలోకి తీసుకోవాలన్న సీఎం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్5,(నిజం చెపుతాం) మనది రైజింగ్ తెలంగాణ... కాబట్టి దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని బోయినపల్లి గాంధీ తత్వ చింతన కేంద్రంలో కులగణనపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కులగణన సర్వేను ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు.కులగణనపై తమ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే ప్రథమ కర్తవ్యమన్నారు. కులగణనను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. కులగణనను త్వరితగతిన పూర్తి చేసి బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లను అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కులగణనను 2025 జనగణనలో పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఈ వేదిక పైనే తీర్మానం చేస్తున్నామన్నారు. కులగణనపై పౌర సమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ హైదరాబాద్ రావడం గొప్ప విషయమన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనకు కులగణన సర్వే కీలకమన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు.

## కులగణనపై .....
# రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,నవంబర్5,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కులగణనపై ఏర్పాటు చేసిన సదస్సుకు రాహుల్ గాంధీ హాజరై ప్రసంగించారు.కులగణనను ఎక్స్‌రేతో పోల్చుతానని ఆయన అన్నారు. ఈ కాన్సెప్ట్ సెన్సెస్ ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుందని తెలిపారు.కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు ఎక్కువగా ఉంటాయని రాహుల్? గాంధీ వ్యాఖ్యానించారు. అంటరానితనం భారత్‌లో తప్ప ఈ ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. దేశం ఆర్థికంగా ఎదగాలంటే కులవివక్ష ఉండకూడదని అభిప్రాయపడ్డారు. కులగణనలో కొన్ని పొరపాట్లు జరగవచ్చని వాటిని సరిదిద్దుతామని స్పష్టం చేశారు.రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేదానిపై సామాన్యులే నిర్ణయించాలని ఆయన పేర్కొన్నారు. దేశంలో కులవ్యవస్థ ఉందని ఒప్పుకొందామన్నారు రాహుల్ గాంధీ.తాను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని కొందరు ఆరోపణలు చేస్తున్నారని రాహుల్ మండిపడ్డారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? అని ప్రశ్నించారు. ఈ కులగణన ద్వారా ఓబీసీలు, దళితులు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుందన్నారు. ఈ కులగణన తర్వాత ఎవరి వద్ద ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందామన్నారు. జనాభా తగ్గట్లు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. కులగణన చేస్తామని పార్లమెంట్?లో స్పష్టంగా చెప్పానని, ఇప్పుడు అమలు చేస్తున్నామని రాహుల్ చెప్పారు.అంతకుముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ ర్యాలీగా బోయిన్‌పల్లికి చేరుకున్నారు. రాహుల్ రాకతో ఆ మార్గంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.

## రేషన్ కార్డుదారులకు
## తెలంగాణ ప్రభుత్వం శుభవార్త

- వచ్చే ఏడాది జనవరి నుంచి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని వెల్లడి
- సన్నధాన్యంపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని వ్యాఖ్య
- ధాన్యం సేకరణను విజయవంతం చేయాలని పిలుపు



## ఇందిరాపార్క్ వద్దకు ఆటోలో ప్రయాణించిన కేటీఆర్

- హామీలు అమలు చేయాలంటూ ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నా
- మహాధర్నా వద్దకు ఓ ఆటోలో చేరుకున్న కేటీఆర్
- ఆటో డ్రైవర్‌తో ముచ్చటించిన కేటీఆర్



హైదరాబాద్,నవంబర్5,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆటోలో ప్రయాణించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహా ధర్నా ప్రాంతానికి ఆయన ఆటోలో చేరుకున్నారు. కేటీఆర్ మొదట నందినగర్‌లోని తన నివాసం నుంచి కారులో బయలుదేరారు. ఆ తర్వాత కొందరు సీనియర్ నాయకులతో కలిసి ఆటో ఎక్కిన కేటీఆర్ మహాధర్నా వద్దకు చేరుకున్నారు. ఆటో డ్రైవర్‌తో కేటీఆర్ కాసేపు ముచ్చటించారు. ఆయన ఆటోలో కూర్చొని వెళుతుండగా కొంతమంది కార్యకర్తలు, అభిమానులు ఆయనతో సెల్ఫీ తీసుకోవడానికి పోటీపడ్డారు.

### హామీలు అమలు చేయాలని మహాధర్నా...

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత బస్సు పథకం కారణంగా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్లు మహాధర్నా నిర్వహిస్తున్నారు. ఆటో, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నారు.మహాలక్ష్మి స్కీంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనిని వెంటనే అమలు చేయాలని డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. ఆటో, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. యాప్‌లతో అనుమతి లేకుండా నడుస్తున్న టూ వీలర్లను నిషేధించాలని కోరుతున్నారు. ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

## అర్చకులకు శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం



ఏపీ సర్కారు రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు తియ్యని కబురు చెప్పింది. రూ.50 వేల ఆదాయం దాటిన ఆలయాల్లో పనిచేసే అర్చకుల కనీస వేతనం పెంపుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. అర్చకులకు కనీసం వేతనం రూ.15 వేలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చెప్పారని ఆనం వివరించారు. తమ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలో 3,203 మంది అర్చకులకు లబ్ధి కలగనుందని తెలిపారు. అర్చకుల వేతనాల పెంపు వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా రూ.10 కోట్ల మేర భారం పడనుందని అన్నారు. ఇందులో కొంత మొత్తం సీజీఎఫ్ నిధుల నుంచి చెల్లించాలని నిర్ణయించామని వెల్లడించారు. ఇక... వేదపండితులు, వేద విద్యార్థులకు నిరుద్యోగ భృతి ద్వారా లబ్ధి చేకూరనుందని ఆనం వివరించారు.

## నేడు ఏపీ క్యాబినెట్ సమావేశం

అమరావతి,నవంబర్5,(నిజం చెపుతాం) (నవంబరు 6) ఏపీ క్యాబినెట్ సమావేశం జరగనుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు క్యాబినెట్ భేటీ ప్రారంభం కానుంది. ల్యాండ్ గ్రాబింగ్ చట్టం-1982 రిపీల్ బిల్లు ప్రతిపాదనలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల వల్ల కేసుల నమోదుకు ఆటంకాలు ఏర్పడుతున్నట్టు గుర్తించారు. వైసీపీ పాలనలో లక్షల ఎకరాలు అన్యాక్రాంతమైనట్టు ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వానికి వచ్చే ఫిర్యాదుల్లో 80 శాతం భూ ఆక్రమణలపైనే ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుత చట్టంతో అక్రమార్కులపై చర్యలకు ఇబ్బందులు వస్తున్నట్టు ప్రభుత్వం భావిస్తోంది.

## వరంగల్ పై తెలంగాణా సర్కార్
# ఫుల్ ఫోకస్

- త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తాం
- వరంగల్ అభివృద్ధికి సమీక్షా సమావేశం
- వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,నవంబర5,(నిజం చెపుతాం) ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న వరంగల్ పై తెలంగాణా సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. ఓరుగల్లు వాసులకు శుభవార్త చెప్పింది. వరంగల్ నగర అభివృద్ధికి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 2050 జనాభాను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుది దశకు చేరుకుందని త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మాస్టర్ ప్లాన్‌ను విడుదల చేస్తారని వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.వరంగల్ అభివృద్ధికి సమీక్షా సమావేశంనేడు హైదరాబాద్‌లోని ఎమ్ .సి.హెచ్ .ఆర్.డీ లో వరంగల్, హన్మకొండ జిల్లాల అభివృద్ధి కార్యక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన మాస్టర్ ప్లాన్ తో పాటు అనేక కీలక అంశాలను చర్చించారు.మాస్టర్ ప్లాన్ తో పాటు ప్రధానంగా చర్చించిన అంశాలు ఇవేవరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్, భద్రకాళి టెంపుల్ అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మెగా టెక్స్‌టైల్ పార్క్, మామునూరు ఎయిర్‌పోర్ట్, ఎకో టూరిజం తదితర అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి పరచాలన్న కృతనిశ్చయంతో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న వరంగల్ మాస్టర్ ప్లాన్‌ను తమ ప్రభుత్వం కొలిక్కి తీసుకువచ్చిందని అన్నారు.మామునూరు ఎయిర్ పోర్ట్ పై శుభవార్తఇక వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరగనున్నాయని కూడా చెప్పారు. హైదరాబాద్ మినహా రాష్ట్రంలో మరెక్కడా ఎయిర్‌పోర్ట్ లేదని వరంగల్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ రాబోతోందని, వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించి ఏడాదిలోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. 2050- విజన్‌తో వరంగల్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసినట్టు తెలిపారు.ఇన్నర్ రింగ్ , ఔటర్ రింగ్ రోడ్డు పనులపై ఆదేశంఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌కు అవసరమైన భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలన్నారు. 41 కిలోమీటర్ల పరిధి ఉన్న వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును మూడు దశల్లో చేపట్టాలని మొదటి దశలో 20 కిలో మీటర్లు, రెండవ దశలో 11 కిలోమీటర్లు, మూడవ దశలో 9 కిలోమీటర్లు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.భద్రకాళి చెరువులో పూడిక తీత పనులకు ఆదేశం 382 ఎకరాల పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువులో



పేరుకుపోయిన పూడికను తీయాలని , ఇందుకు సంబంధించిన పనులను రేపటినుంచే మొదలు పెట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండ చెరువును ఖాళీ చేయాలని అధికారులకు సూచించారు . ఈ చెరువు 40 శాతం గుర్రపుడెక్కతో నిండిపోయిందన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులపై ఆదేశంమెగా టెక్స్ టైల్ పార్క్ లో ఏర్పాటు చేసిన కంపెనీలు తప్పనిసరిగా స్దానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మొత్తంగా వరంగల్ అభివృద్ధిపై నిర్వహించిన విస్తృత స్ధాయి సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలతో ఓరుగల్లు వాసులలో హర్షం వ్యక్తం అవుతుంది.

## మిర్యాలగూడ బిసి సభలో తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలను ఖండించిన బాసాని గిరి



మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: బీసీ సభలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. బీసీ సభకు హాజరైన ఆయన, బీసీల సమస్యలపై కాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బట్టుల లక్ష్మా రెడ్డి (బిఎల్ఆర్)ను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 'చివరి ఓసి ఎమ్మెల్యే' మరియు 'చివరి ఓసి ముఖ్యమంత్రి'గా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ వ్యాఖ్యలపై బాసాని గిరి స్పందిస్తూ, "బీసీ సభలో బీసీల హక్కుల కోసం, బీసీ కమిషన్ ఏర్పాటుకు మరియు బీసీ చైర్మన్ నియామకంపై చర్చించాల్సిన అవసరం ఉంది. కాని బిఎల్ఆర్ మద్దతుతోనే ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న, అలాంటి ప్రతినిధులపై విమర్శలు చేయడం అసంబద్ధం," అని అన్నారు. ఇటువంటి పదజాలం ఉపయోగించడం సభకు తగదని, ముఖ్యమంత్రి మరియు బిఎల్ఆర్‌పై చేసిన వ్యాఖ్యలు చివరి ఓసి ఎమ్మెల్యే మరియు చివరి ఓసి ముఖ్యమంత్రి అని మాట్లాడడం అసభ్యంగా ఉన్నాయని గిరి తీవ్రంగా విమర్శించారు. "తిన్నింటి వాసాలు లెక్కపెట్టే విధంగా మాట్లాడటం మానుకోవాలి," అని బాసాని గిరి అన్నారు ఈ కార్యక్రమంలో తాడూరి నాగేందర్, ఎల్పటి సందీప్ ,పొలాస శీను, బాసాని మల్లేష్, పాల్గొన్నారు

## ప్రతీ ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి-ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

ఈరోజు నల్గొండ జిల్లా కేంద్రంలో స్టేట్ సివిల్ సప్లై కమిషనర్ డి.ఐస్ చౌహాన్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మరియు జెసి గార్లతో సమావేశం అయిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి –బి ఎల్ ఆర్ మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతులకు ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి ఇబ్బందీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.. అలాగే అవసరమైన మేరకు మండలాల్లో నూతన ఐ కె బి సెంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు ... రైస్ మిల్లులలో రైతులకు తగిన గిట్టుబాటు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని అన్నారు... అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు..

## బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'ఆత్మబంధు' కార్యక్రమం - అంత్యక్రియల అనంతరం భోజనాల పంపిణీ



మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

పేద కుటుంబాలకు అండగా నిలవాలని కృషిచేస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గౌరవ శ్రీ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు, అంత్యక్రియల అనంతరం స్వర్గస్తుల కుటుంబాల కోసం 'ఆత్మబంధు' కార్యక్రమంలో భోజనాలు పంపిణీ చేస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పించారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల, తిరుమలగిరి సాగర్, త్రిపురారం మండలాలకు చెందిన ఎ. మాణిక్యా చారి, జమ్ముల లక్ష్మయ్య, ధనావత్ సేవ నాయక్, పజ్జురి రాములమ్మ కుటుంబాలకు సోమవారం ఒక్కొక్క కుటుంబానికి 100 భోజనాలు పంపించడమైంది. స్వర్గస్తుల కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారిని ఆదుకునేందుకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9581742356 ను సంప్రదించవచ్చని పాండురంగారెడ్డి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు, ప్రాంతీయ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 'హలో బీసీ ఛలో హైదరాబాద్' సదస్సులో బీసీల డిమాండ్లపై ఉద్యమ దీక్ష



మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్).

కాచిగూడలోని అభినందన గ్రాండ్ హోటల్‌లో జరిగిన 'హలో బీసీ ఛలో హైదరాబాద్' పేరిట నిర్వహించిన బీసీల మేధో మదన సదస్సుకు మిర్యాలగూడ పట్టణం నుండి పెద్ద సంఖ్యలో బీసీ విద్యార్థులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే వరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు టైగర్ ఆర్. కృష్ణన్న నేతృత్వంలో అలుపెరగని పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. పగిడి జీడయ్య యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ, బీసీ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా, పెండింగ్‌లో ఉన్న 4 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని, ఈ విషయమై రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సదస్సులో బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల వెంకటేశ్వర్లు గౌడ్, కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి ఐ. ఆర్. ప్రసన్న గౌడ్, నాగరాజు, శ్రీను, వెంకన్న, రాజేష్, సతీష్, సైదిరాజు, నాగయ్య, రాము, జైపాల్, వెంకటేష్ గౌడ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి సంఘంలో కొత్త స్ఫూర్తి - రాపోలు వెంకటేశ్వర్లుకు రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి



మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

హైదరాబాద్, బషీర్ బాగ్ : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన వల్లకాటి రాజ్ కుమార్, ప్రెస్ క్లబ్‌లో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన పద్మశాలి నాయకుడు రాపోలు వెంకటేశ్వర్లును రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంధర్బంగా రాపోలు వెంకటేశ్వర్లు తన ఎన్నికకు సహకరించిన సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పద్మశాలీల అభ్యున్నతికై నిరంతరం కృషి చేస్తానని, వారి సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## కిడ్నీ బాధితుల సమస్య పరిష్కారానికై డయాలసిస్ హెపటైటిస్ -బి మిషన్ ను అందుబాటులో ఉంచాలి




ఎస్ఎఫ్ఐ–డివైఎఫ్ఐ–కెవిపిఎస్ డిమాండ్

మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) కుల వ్యతిరేక పోరాట సమితి ( కెవిపిఎస్) సంఘాల ఆధ్వర్యంలో కిడ్నీ సమస్య తో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో చికిత్స కొరకు వస్తున్న బాధితులకు డయాలసిస్ హెపటైటిస్ %దీ%–మిషన్ అందుబాటులో ఉంచి వైద్యులకు చికిత్స చేయాలని మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్స్ సూపర్డెంట్ గారికి నీతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘాల నాయకులు పరశు రాములు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు దామరచర్ల ప్రాంతంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, పారిశ్రామిక ఇండస్ట్రీల వల్ల వచ్చే కాలుష్యం ద్వారా నీరు గాలి కలుషితమై రోజురోజుకు కిడ్నీస్ బాధితులు పెరిగిపోతున్నారు కిడ్నీ సమస్యతో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు చికిత్స కోసం వస్తున్న బాధితులకు డయాలసిస్ హెపటైటిస్–బి మిషన్ లేకపోవడం వల్ల సరైన వైద్య సౌకర్యం కల్పించకుండా నల్గొండ నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి కిడ్నీస్ బాధితులను తరలించడం వల్ల కిడ్నీ సమస్యతో బాధపడుతున్న బాధితులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాళ్లు అన్నారు కొంతమంది బాధితులు మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ హెపటైటిస్–%దీ% మిషన్ లేకపోవడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారితే వైద్యరంగం బలోపేతమైతదని భావించిన పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందన్నారు ఈ విషయంపై ప్రభుత్వ వైద్య స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని డయాలసిస్ హెపటైటిస్–%దీ% మిషన్ ను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివి జన్ అధ్యక్షుడు జగన్ నాయక్ డివైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వదూద్ ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి న్యూ మాన్ నాయకులు వినయ్ వెంకటేష్ రవి అప్రోజ్ పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ లో మర్రి ఎలియాస్ గారికి ఉపాధ్యక్ష పదవి - ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సేవలకు ప్రతిఫలంగా ప్రాతినిధ్యం


తెలంగాణ ఫోటో & వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం

తేది:05-11-2024

తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం కోసం మీ శాయశక్తులా కృషి చేస్తారని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా మిమ్మల్ని అనగా శ్రీ మర్రి ఎలియాస్ గారిని చిరునామా నల్గొండ నియమిస్తూ మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం, మీరు రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గ సూచనలతో తెలంగాణ రాష్ట్ర ఫోటో & గ్రాఫర్స్ సంక్షేమ సంఘానికి స్వచ్ఛందంగా సేవ చేస్తూ యావత్తు ఫోటో గ్రఫీ రంగం అభివృద్ధికి మరియు సంక్షేమానికి పాటుపడతారని, భావితరాల ఫోటోగ్రాఫర్లకు ఆదర్శప్రాయంగా ఉంటారని ఆశిస్తూ...

TGPVWA

Reg No.1326/10

అధ్యక్షులు ఎస్.కె. హుస్సేన్ గారు సెల్: 7013952949

ప్రధాన కార్యదర్శి లడె రవి గారు సెల్: 9000976567

కోశాధికారి భీమిడి మాధవరెడ్డి గారు సెల్: 9849966902

మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ కు మర్రి ఎలియాస్ గారు ఉపాధ్యక్షులుగా నియమిం చబడటం పట్ల మిర్యాలగూడ పట్టణ ప్రజలతో పాటు ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు ఆనందంగా స్పందించారు. రాష్ట్ర స్థాయిలో ఈ కీలకమైన పదవిని అధిరోహించడం పట్ల తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ తరఫున మర్రి ఎలియాస్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మర్రి ఎలియాస్ గారు మిర్యాలగూడ ఫోటోగ్రాఫర్స్ యూనియన్ లో సీనియర్ ఫోటోగ్రాఫర్ గా సుపరిచితులై, జిల్లా యూనియన్ లో అనేక సేవలు అందించారు. నల్గొండ జిల్లాలో ఫోటోగ్రాఫర్ కమ్యూనిటీకీ సేవలు అందిస్తూ, తన ప్రతిభతో పేరు తెచ్చుకున్న ఎలియాస్ గారి సేవలను గుర్తించి రాష్ట్ర యూనియన్ ఈ పదవి ఇచ్చినందుకు ఆనందంగా ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎలియాస్ గారు మాట్లాడుతూ, "రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ యూనియన్ లో సేవలు చేయడం గౌరవంగా భావిస్తున్నాను. ఈ పదవి బాధ్యతగా తీసుకొని యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తాను" అని పేర్కొన్నారు.

## మిర్యాలగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మౌన ప్రదర్శన - ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కార్యకర్తలు




మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నవంబర్ 3న జరిగిన బీసీ గర్జన సభలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి పై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ కార్యకర్తలు మౌన ప్రదర్శన చేశారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తూ కార్యకర్తలు నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడారు. వారు పార్టీకి చెందిన ముఖ్యనేతలపై చేసిన అసభ్యపూరిత వ్యాఖ్యలపై మండిపడుతూ తక్షణమే పార్టీ అధిష్టానం స్పందించి తీన్మార్ మల్లన్న పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యకర్తల మౌన నిరసన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సదస్సుకి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు



మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు ఆధ్వర్యంలో ఈరోజు మిర్యాలగూడ నుండి హైదరాబాదుకు ర్యాలీగా బయలుదేరిమాదిగలు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామజికంగా వెనుకబాటుకు రాజకీయ పార్టీలు అవలంబిస్తున్న విధానాలపై చర్చ అలాగే భవిషత్ కార్యాచరణ ప్రకటన కొరకుతేది:05-11-2024 మంగళవారం నాడు హైదరాబాద్ హబ్సిగూడ సుప్రభాత్ హోటల్ ఉదయం. 11:గంటలకు నిర్వహించిన%వీ౯ూా% రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిధులు మేడి పాపన్న, పాల్గొనిమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణ కాకుండా మాదిగలను అనిచివేస్తూ దొరల రాజ్యం లో ఉన్నటువంటి విధి విధానాలపై రేపు జనవరిలో జరగబోయే చలో హైదరాబాద్ హలో మాదిగ కార్యక్రమాన్ని చేపట్టాలని మాదిగల దమ్ముంటే చూపించి మా హక్కులు మాకు కావాలని ఏబిసిడి వర్గీకరణ అయ్యేంతవరకు ఉద్యమం ఆగదని బిజెపికి పార్టీకి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని మాట్లాడారుఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ కోర్ కమిటీ సభ్యులు కత్తుల తులసి దాస్, నూక మండలానికి పంగు కాశయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బలుగూరి పౌలు, నగేష్ రాష్ట్ర నాయకులు మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు ఇంద్రపల్లి శ్రీనివాస్, దామరచర్ల మండల అధ్యక్షులు గద్దల సత్యం, వేములపల్లి మండల అధ్యక్షుడు వల్లపు దాస్ కిరణ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో కెరియర్ గైడెన్స్ సెమినార్ - విద్యార్థులకు భవిష్యత్ కోసం మార్గదర్శనం




మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

హౌసింగ్ బోర్డు ప్రాంతంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ఆవరణలో 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే సెమినార్ ఘనంగా జరిగింది. ప్రముఖ వెలాసిటీ ఎడ్యుకేషనల్ సొల్యూషన్స్, హైద్రాబాద్ సంస్థ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సెమినార్ లో "ఏ కోర్సు ఎంచుకోవాలి?", "భవిష్యత్తులో ఎలా ముందుకు సాగాలి?" వంటి కీలక విషయాలపై ప్రముఖులు విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఫ్యూచర్డాట్స్ హైద్రాబాద్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పవన్ కుమార్, విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, మెళకువలు, నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్ ప్రణాళికపై విలువైన సూచనలు ఇచ్చారు. మినహాయింపుగా, ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించేందుకు గత సంవత్సరం జి. పి. ఏ. 10/10 మరియు 9.8 సాధించిన విద్యార్థులకు ఏం.ఇ.ఓ. చేతుల మీదుగా నగదు బహుమతులు అందజేశారు. ఈ సెమినార్ లో పాఠశాల కరస్పాండెంట్ మరియు వెలాసిటీ ఎడ్యుకేషనల్ సొల్యూషన్స్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.వి.కె. రామన్, ప్రిన్సిపాల్ కె.కె. జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్, ప్రముఖ జర్నలిస్టు మరియు లెక్చరర్ చెన్నూరి రవి కుమార్, న్యాయవాది గూడూరు శ్రీనివాస రావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. 9వ మరియు 10వ తరగతి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో విశేషంగా పాల్గొన్నారు.

## ఆదివాసి మహిళ కుంభం రేణుక ఎరుకల పై అత్యాచారంను సుమోటోగా స్వీకరించిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు



బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సిరిశాల శ్రీనయ్య.

ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్.

మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సురేష్

మిర్యాలగూడ నవంబర్ 5 (నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ కమిషనర్ మేము బాధిత రాలు తరపున చేసిన పోరాట ఫలితంగా కృషిని గుర్తించడం జరిగినందుకు హర్షం వ్యక్తం చేస్తూ

ఆదివాసి గిరిజన మహిళ కుంభం రేణుక పై అత్యాచారం చేసిన గంట కృష్ణయ్య పై ఎస్సీ,ఎస్టీ ఆకృత్యాల నిరోధక చట్టం మరియు నిర్భయ కేసులను వెంటనే నమోదు చేసి చట్టపరంగా శిక్షించాలి బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శిరీషాల శ్రీనయ్య,ఏఐఎంఐఎం నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి మరియు మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఫరూక్,మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ నవంబర్ 5న,మంగళవారం నాడు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ స్థానిక సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ కి నిందితుని పై మరొకసారి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వినతి పత్రాల ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మరియు నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి శిరీశాల శ్రీనయ్య, ఏఐఎంఐఎం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి మరియు మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఫరూక్,మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ కార్యదర్శి చల్లపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగుల చవితి సందర్భంగా నాగేంద్రునికి పూజలు: నిర్వహించిన భక్తులు





అడవిదేవులపల్లి:అక్టోబర్ 05(నిజం న్యూస్) దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి అంటారు. నాగుల చవితి సందర్భంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ఉన్నటువంటి నాగేంద్రుని పుట్ట వద్దకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పుట్టను అలంకరించి ధూప, దీప, నైవేద్యాలతో ఆ నాగేంద్రుని పూజించారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేత



ఆలేరు నవంబర్ 5 (నిజం చెపుతాం)

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని బిజెపి మండల మరియు పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి కిషన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశానికి వెన్నుముకైనా రైతన్న కష్టాలను పట్టించుకోవటం లేదని రైతు పండించిన పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు అని తెలిపారు.ఇప్పటికే దళారులు రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకే వడ్లు కొనుగోలు చేస్తున్నారన్నారనీ దీని వలన రైతన్నలు నష్టపోయి అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారననీ ధ్వజమెత్తారు.పంట రుణమాఫీ నామమాత్రంగా చేస్తున్నారని,ఇప్పటివరకు రైతు భరోసా రైతులకు అందించలేదఅన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రైతులను చైతన్యపరిచి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రైతు సమస్య పరిష్కరించేంతవరకు ఉద్యమిస్తామన్నారు.రెవెన్యూ అధికారికి రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్,పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు జాంగిర్,ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీకారి కృష్ణ,అధికార ప్రతినిధి దశరథ,కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి,సీనియర్ నాయకులు తోట మల్లయ్య,ఉపాధ్యక్షులు మాసపేట రాజు,రవి ప్రధాన కార్యదర్శి కల్లేపు రాజు,నాయకులు కే.మధు,వెంకటేష్,సతీష్ ,శ్రీకాంత్,నాగరాజు,శంకర్,పరశురాములు,శివ తదితరు పాల్గొన్నారు.

## ధాన్యం కొలుగోలు వెంటనే ప్రారంభించాలి

కార్యదర్శి దూపటి వెంకటేష్



ఆలేరు నవంబర్ 5 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని అన్ని ఐకెపి సెంటర్లకు,వ్యవసాయ మార్కెట్ యార్డుకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాడు సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డు ను సందర్శించి,ధాన్యాన్ని తెచ్చి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ రైతులు పంట పండించిన ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ కు తీసుకోవచ్చి పది రోజులు గడిచిన ఇప్పటివరకు కొనుగోలు చేయకపోవడం వల్ల అనేక అవస్థలు పడుతున్నారని,తక్షణమే ప్రభుత్వం స్పందించి ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే డబ్బులు చెల్లించేలా ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన పంటను కోసి తీసుకుకొచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసి వారికి ఇవ్వాల్సిన డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,తరుగు పేరుతో రైతులకు ఎలాంటి నష్టం చేయవద్దని గన్ని బ్యాగులు వెంటనే తెప్పించాలని డిమాండ్ చేశారు.అన్ని రకాల వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ చెల్లించాలని,అదేవిధంగా రైతులకు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని,రెండు లక్షల రూపాయలు రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సత్య రాజయ్య,పిక్క గణేష్,మిట్ట శంకరయ్య,కారే రాజు,రామచర్ల సిద్ధులు,సోమయ్య,రైతులు బీర్య,రవి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలతోనే పథకాలు,ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ



సంస్థాన్ నారాయణపురం, నవంబర్5,(నిజం చెపుతాం):రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల6వ,తేదీ నుంచి చేపట్టబోయే ఇంటింటికి సమగ్ర సర్వే సామాజిక,ఆర్థిక,విద్యా, రాజకీయ,కులాల సర్వే కు రాష్ట్ర ప్రజలంతా సహకరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఎన్నికలలో ఇచ్చిన మాట మేరకు ఈ జరుగుతున్న ఈ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ఒక మెగా హెల్త్ చెకప్ మాదిరిగా ఉపయోగపడుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఈ సర్వేలోసమాచారం సేకరిస్తున్నవారు, సమాచారం తెలుపుతున్నవారు ప్రతి తెలంగాణ బిడ్డ ఈ సర్వేలో భాగస్వాములు కావాలని సరితమ్మ కోరారు.రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు,ఎస్సీ,ఎస్టీ,పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక,విద్యా,ఉపాధి,రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం నిమిత్తం ఈ సర్వే కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో సిఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసిందని మునుగోడు నియోజకవర్గం లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే సహకారంతో సబ్బండ కులాలకు ప్రభుత్వ పథకాలు అందించే విధంగా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేస్తారని ప్రజలు సహకారం అందించి సమగ్ర సర్వే విజయవంతం అయ్యే విధముగా చూడాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంటింటికి సమగ్ర సర్వే చేపట్టాలని రాష్ట్ర క్యాబినెట్ శ్రీకారం చుట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి నోముల మాధవరెడ్డి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా,పి ఎ సిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,ఎస్టీ సెల్ నాయకులు కాట్రూట్ రవీందర్ నాయక్,బానోతు లాలు,సీనియర్ నాయకులు జక్కల విక్రమ్,ఉప్పల నాగరాజు,గునిగంటి రాజు గౌడ్,కొండ నవీన్ గౌడ్,లింగంపల్లి నరసింహ,బొమ్మరబోయిన రవికుమార్, కాట్రతు రాములు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్.కాలేజీలో చంద్ర శేఖర్ 50వ వర్ధంతి సభ



ఆలేరు నవంబర్ 5 (నిజం చెపుతాం)

జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వ వర్థంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్. జూనియర్ కాలేజీలో పి.డి.ఎస్.యూ. జిల్లా అధ్యక్షులు రాచకొండ ఉదయ్ అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కుమార్ నాగరాజులు మాట్లాడుతూ జార్జి రెడ్డి ఇచ్చిన పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాల్లో ముందు కొచ్చిన జంపాల ప్రసాద్ రాష్ట్ర వ్యాప్తంగా పి.డి.ఎస్.యూ ని పునర్మించాడని మొదటి మహాసభను ఎమర్జెన్సీ కాలంలోనే ఘనంగా నిర్వహించి,ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థులను విద్యార్థి సంఘంగా మార్చి రాష్టం నలువైపులా పి.డి.ఎస్.యూ ని విస్తరించేలా చేశాడని.50 ఏళ్లుగా పి.డి.ఎస్.యూ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ నిరంతరం విద్యార్థి సమస్యల పరిష్కారం అదే విదంగా సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న దోపిడీ పీడన లకు వ్యతిరేకంగా పోరాడుతుందనీ,ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విద్యార్థులను పట్టిచుకోకుండా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తుందని,విద్యార్థులకు ఓట్లు లేవనే తమ హామీల్లో విద్యారంగానికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదనీ ఆరోపించారు.విద్యార్థులు చదువుతూనే తమ హక్కుల కోసం పోరాడాలని ,విద్యార్థుల పాత్ర లేని ఏ పోరాటం లేదనీ,ఏ పోరాటమైనా విద్యార్థులతోనే విజయ ంవంతమైందని అన్నారు. పి.డి.ఎస్.యూ మాజీ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్ కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్,సాత్విక,శ్రావణి,రమ్య,కల్పన,దివ్య ,నరేష్,కృష్ణ,అరుణ్,రాజు,కిరణ్,విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కొత్త ఆదర్శ రైతుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 05(నిజం చెపుతాం)

భువనగిరి మండల, పట్టణ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆదర్శ రైతుల సమావేశాన్ని నిర్వహించి కొత్త ఆదర్శ రైతుల కమిటీని ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. భువనగిరి ఆదర్శ రైతుల అధ్యక్షుడిగా మొలుగు లక్ష్మయ్య ఉపాధ్యక్షురాలుగా ఒంగేటి నవనీత,ప్రధాన కార్యదర్శిగా కొండ సంధ్య, కార్యదర్శిగా మచ్చ భాస్కర్,కోశాధికారిగా కంచి లలిత,కార్యదర్శిగా బీస సంధ్య కార్యవర్గ సభ్యులుగా రాంపల్లి చంద్రం,బండారు పోశయ్య,జానకిరామ్,గోపగోని మహేష్. మాటూర్ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మొలుగు లక్ష్మయ్య ను మరియు కమిటీ సభ్యులను, పిసిసి డిలీట్ తంగళ్ళపల్లి రవికుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ...గతంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదర్శ రైతులను తీసుకుని రైతులకు మేలు చేసే విధంగా ఆ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. తెలంగాణ వచ్చినాక టిఆర్ఎస్ ప్రభుత్వం ఆదర్శ రైతులను తీసివేసి రైతులకు ఎంతో నష్టం చేసింది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ మెనీపేస్టులో ఆదర్శ రైతులను, తీసుకుంటామని హామీ ఇచ్చినది.అందుకుగాను ఆదర్శ రైతులను తీసుకొని రైతులకు ప్రభుత్వానికి అనుసంధానంగా ఆదర్శ రైతులు ఉంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయ ధర్నా




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబరు 05(నిజం చెపుతాం)

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం తెలిపారు. యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ ముందు భవన నిర్మాణ కార్మికుల ధర్నా జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములుగారి అధ్యక్షతన జరిగిన ధర్నాలో హాజరై వారు మాట్లాడుతూ...భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులో పేరుకుపోయిన క్లైములను పూర్తి చేయాలని,గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఆరోగ్య భద్రత కల్పించాలని,ఇందిరమ్మ ఇండ్లలో ఇండ్లు లేని భవన నిర్మాణ కార్మికులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు.ఇంటి నిర్మాణాలలో స్థానిక భవన నిర్మాణ కార్మికులతో పనులు చేయించాలని,ప్రతీ కార్మికుడికి ద్విచక్ర వాహనం ఇవ్వాలి. పెరిగిన ముడి సరుకుల ధరలు తగ్గించాలి. నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలన్నారు.పలు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు మాట్లాడుతూ... సాంకేతిక లోపం మూలంగా నూతనంగా కార్మికులకు లేబర్ కార్డులు నమోదు కావడంలేదన్నారు. కార్మికులకు చేసే వైద్య పరీక్షల్లో నాణ్యత లేకుండా ఏజెన్సీలు అవినీతికి పాల్పడుతున్నా ప్రభుత్వం,అధికార యంత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.ధర్నా అనంతరం ఆఊ జగన్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,జిల్లా కమిటీ పోతరాజు జహంగీర్, జిల్లా నాయకులు తూటి వెంకటేశం వంగాల మారయ్య,జుంపాల మహేష్,రాసాల రమేష్,ఎస్ కే శీను,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు ఆశవహుల్లో అలజడి



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 5 (నిజంచెబుతాం):వచ్చే నెలలో ఎట్టి పరిస్థితుల్లో సర్పంచ్ ఎన్నికలు జరిపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించడంతో ఆశావహుల్లో అలజడి మొదలైంది.ఎప్పటి నుంచో ప్రజల్లో ఉంటూ వారికి అవసరమైన సేవలు చేస్తున్న నాయకులు టికెట్ ను ఆశిస్తున్నారు.వారితో పాటు నిత్యం నాయకుల వెన్నంటి ఉంటూ నియోజక వర్గాల ఇంచార్జిలు,డీసీసీ ప్రెసిడెంట్లకు సన్నిహితంగా ఉన్నవారు సైతం పోటీకి సై అంటున్నారు.ఒకరు ప్రజల్లో ఉంటూ ప్రజా సేవచేస్తున్న వాళ్ళ అయితే,మరోకారు నియోజకవర్గాల ఇంచార్జిలను,ఆ పై స్థాయి వారిని నమ్ముకునే పోటీలో ఉండబోతున్నారని ఊహగాణాలు ఉన్నాయి.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం రేవంత్ రెడ్డి లాంటి పక్కా మాస్ లీడర్ ఈ సారి సీఎంగా పదవిలో ఉండటంతో సర్పంచ్ ఎన్నికలలో పోటీకి మునుపెన్నడూ లేనంత ఆసక్తిని కలిగించే అవకాశాలున్నాయి.

## టి ఎఫ్ టి విధానాన్ని కొనసాగించాలని ఎక్సైజ్ సూపరిండెంట్ కు వినతి



రాజాపేట, నవంబర్5(నిజంచెపుతాం)

రాజపేట మండలం కుర్రారం గ్రామ గీత కార్మిక సంఘం టి ఎఫ్ టి ని కొనసాగించాలని కోరుతూ. గీత కార్మిక సంఘం సభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ను మంగళవారం కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కొన్ని సంవత్సరాల నుండి పేద గీత కార్మికులు కల్లుగీతను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారని.ప్రభుత్వం నుండి వచ్చే ఎక్స్రేషియ మరియు 50 సంవత్సరాల పైబడిన వారికి టిఎఫ్ టి లైసెన్స్ ల ద్వారా పెన్షన్ సహాయాన్ని పొందుతున్నామని, గ్రామానికి చెందిన కొంతమంది సొంత వ్యాపారాలు నిర్వహించుకుంటూ,రియల్ ఎస్టేట్ రంగంలో కొనసాగుతూ టి ఎఫ్ టి లైసెన్స్ లేని వారు, గీత వృత్తి రానివారు పెత్తనం చెలాయించుట కోసం సొసైటీ చేయాలని కుట్రలు చేస్తున్నారని. పేద గీత కార్మికులమైన మాకు టి ఎఫ్ టి విధానాన్ని కొనసాగించాలని ఎక్సైజ్ సూపర్డెంట్ ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం (టి ఎఫ్ టి) అధ్యక్షులు పాండవుల ప్రభాకర్ గౌడ్,లింగయ్య గౌడ్, ఊట్కూర్ రవీందర్ గౌడ్,బూరుగు రమేష్ గౌడ్, ఊట్కూరు సోమలింగం,శీను గౌడ్, పాండవుల లక్ష్మణ్ గౌడ్,యాదగిరి గౌడ్,లింగయ్య గౌడ్, బసవయ్య గౌడ్,లింగయ్య గౌడ్,దశరథ గౌడ్,పోశెట్టి గౌడ్, స్వామి గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, సురేష్ గౌడ్, సుమన్ గౌడ్,వెంకటేశం గౌడ్, బాలయ్య గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ నవంబర్ 5 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన ఎర్ర ఎల్లయ్య అనారోగ్యంతో మరణించారని సమాచారం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆయన టీం సభ్యులను పంపించి మృతుని కుమారుడు ఎర్ర నరసింహకు 5000వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్వర్తి గ్రామ ప్రజలు, యువత, ఏజేఆర్ టీం పాల్గొన్నారు.

## బిసి కుల గణన డెడికేషన్ కమిటీ నిర్ణయాన్ని సోగతిస్తున్నాం జిల్లా కార్యదర్శి ఊరు బండి శ్రీనివాస్ యాదవ్



మాడుగుల పల్లి మండలం నవంబర్ 5(నిజం చెప్తా) మాడుగుల పల్లి మండలంలో విలేకరుల సమావేశంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరు బండి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేషన్ చేయడాన్ని పట్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నాం భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు బీసీలకు ఎటువంటి అన్యాయం జరగకుండా హైకోర్టు ఇచ్చినటువంటి ఆదేశాల ప్రకారం బీసీలకు ఎటువంటి న్యాయం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని బీసీలు ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కుంటి గొర్ల కోటి యాదవ్ చెట్లంక సైదులు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కుల సర్వే శిక్షణ కార్యక్రమం లో ఏన్యుమలేటర్లు కిట్లు పంపిణి

మండల తాహ సిల్దార్ పాలే కమలాకర్.

పాలకవీడు నవంబర్ 5( నిజం చెపు తాం న్యూస్):

పాలక వీడు మండల స్థాయి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే శిక్షణ కార్యక్రమం ఏన్యుమేటర్ లకు కిట్ల పంపిణి కార్యక్రమం మండల రెవెన్యూ అధికారి పోలే. కమలాకర్ ఆధ్వర్యంలో జరిగింది.వారు మాట్లాడుతూ సర్వేలు సమగ్రంగా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చేయాలని, జిల్లా స్థాయిలో మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య, మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా తయారుచేసి ప్రణాళికలను సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ షేక్ యూసుఫ్, కొండా.బాలకృష్ణ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో కాలం(7)లో పద్మశాలి అని వ్రాయాలి సూర్యాపేట పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంత కన్వీనర్ మిట్ట కోల సతీష్

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 5 నిజం చెపుతా%శీ% న్యూస్

నవంబర్ 06 తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ కుల సర్వే) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పద్మశాలి ఫారం లోని 7వ, ( కులం) కాలంలో 'పద్మశాలి' అని తప్పకుండా రాయాలని గతంలో జరిగిన సమగ్ర సర్వేలో పద్మశాలికి బదులుగా'నేత' అని కొందరు' సాలే ' అని రాయించడం జరిగిందని ఇందు మూలంగా రాష్ట్రంలో 'పద్మశాలి' కుల బాంధవుల జనాభా తక్కువ అని తేలిందని కావున పద్మశాలి కులస్తులందరూ తప్పనిసరిగా కులం కాలం (7) లో పద్మశాలి అని మాత్రమే తప్పక వ్రాయాలని పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంత కన్వీనర్ మిట్ట కోల సతీష్ ఒక ప్రకటనలో విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు .

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డిఐఈఓ

విద్యార్థులు చదువుల్లో రాణించాలి...ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి...

జిల్లా ఇంటర్ కళాశాల విద్యాధికారి భాను నాయక్...

సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 5 నిజం చెపుతాం న్యూస్

ఇంటర్ కళాశాలల విద్యార్థులు చదువులో రాణించాలని, జిల్లా ఇంటర్ కళాశాలల విద్యాధికారి భాను నాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో ప్రేర్ లో పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో, ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు స్టడీ ఓవర్లు పెంచాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని, దీనికి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు.విద్యార్థులు 75 హాజరు శాతం ఉండాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలని,చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే ను త్వరగా పూర్తి చేయాలి.

-.తాసిల్దార్ సైదులు



నేరేడుచర్ల నవంబర్ 5( నిజం చెపుతాం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయాలని నేరేడుచర్ల తాసిల్దార్ సురభి సైదులు కోరారు మంగళవారం స్థానిక టౌన్ హాల్లో సర్వే సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు . సమగ్ర సర్వే మొత్తం 75 అంశాల పైన చేయాల్సి ఉంటుందని సిబ్బంది క్షుణ్ణంగా చదివి ఇంటి యజమానుల నుండి వివరాలను సేకరించాలని కోరారు. దరఖాస్తు నింపే సమయంలో ఎటువంటి తప్పులు లేకుండా చూసుకోవాలని అన్నారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో 61 మంది ఎన్యూమిని లెటర్లు. ఏడుగురు సూపర్వైజర్లు. మున్సిపాలిటీలోని 15 వార్డులలో 46 మంది సిబ్బంది సర్వేలో పాల్గొంటారని తెలిపారు. ఇంటికి వచ్చే సిబ్బందిని కి గృహ యజమానులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సోమసుందర్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఏ.ఎస్.ఓ.సురేందర్ రెడ్డిలు ఉన్నారు

## జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి



సూర్యాపేట్ ప్రతినిధి నవంబర్ 5 నిజం చెపుతాం న్యూస్

దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన జాతీయ నాయకుల విగ్రహాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం రాత్రి హైదరాబాదులోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబీర్ చెరువు వద్ద నెలకొల్పిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం సిగ్గుచేటు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం మూసి నదిని పక్షాన చేసి ప్రపంచంలోనే ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన శుభ సందర్భంలో ఇలాంటి సంఘటన జరగడం జాతికే అవమానం అన్నారు. ఇలాంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా రాష్ట్రంలో ఉన్న అన్ని జాతీయ నాయకుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కొండ శ్రీనివాసరావు, నవిలిపురి నరేందర్, బచ్చు శ్రీనివాస్, వాసా చంద్రశేఖర్, సాతునూరి బిక్షం, కోటగిరి శ్రీనివాస్, ఉప్పలంచు కృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## పబ్లిక్ డిమాండ్ పై దూసర్లపూడి పోరాటం



కాకినాడ కలెక్టరేట్ లో రెండవ రోజుకి చేరిన నిరాహార దీక్ష...

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) నవంబర్ 5 : కాకినాడలో 8విలీన గ్రామాల పెండింగ్ ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలు నిర్వహించి ఆర్థిక సంఘం నిధులు వెనక్కి పోకుండా వుండేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు చేపట్టిన నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరుకుంది. కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి ఆర్ వో జి వెంకట్రావు సోమవారం రాత్రి సందర్శించారు. ఈమేరకు పబ్లిక్ డిమాండ్ పై ప్రభుత్వానికి జిల్లా కలెక్టరేట్ ఫైల్ పంపడం జరిగిందని కాపీ అందజేశారు. విలీన గ్రామాల సాధన సమితి అఖిల పక్షంగా కలెక్టర్ వారిని కలవడం జరుగుతుందని మంగళవారం నాడు సమా వేశం అవుతున్నారని ఆయన తెలిపారు. నగరానికి వచ్చిన మున్సిపల్ మంత్రి పి. నారాయణ పాత్రికే యులతో ప్రెస్ మీట్ నిర్వహిస్తున్న దృష్ట్యా వారిని కలిసేందుకు డెలిగేషన్ టీమ్ వెళుతుందన్నారు. నగరం మరియు విలీన గ్రామాలకు చెందిన అన్ని రాజకీ య పార్టీలు ప్రజాసంఘాలు నగర ప్రముఖులు రమణ రాజు చేపట్టిన ప్రజా హిత దీక్షకు సంఘీభావ మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకటించే వరకు దీక్ష కోన సాగుతుందని ఆయన వివరించారు. పబ్లిక్ డిమాండ్ పై జిల్లా కలెక్టర్ తగు చర్యలకు శ్రద్ధ వహించడంపై సామాజిక వేత్త దూసర్లపూడి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీలో గోదావరి పుష్కరాల ముహూర్తం ఖరారు



తూర్పుగోదావరి జిల్లా (రాజమహేంద్రవరం)నవంబర్ 5..నిజం చెపుతాం న్యూస్..

కోట్లాది మంది పవిత్రంగా భావించే గోదావరిపుష్కరాలకు ముహూర్తం ఖరారైంది. దేశ విదేశాల నుంచి గోదావరి పుష్కరాలకు తరలి రానున్నారు. దీంతో ప్రభుత్వం స్థానిక నేతలు, యంత్రాంగం అప్రమత్తం అయ్యారు. ముందస్తు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. చేపట్టాల్సిన పనులపైన నిర్ణయానికి వచ్చారు. ఈ సారి గోదావరి పుష్కరాల నిర్వహణలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. తాజాగా పుష్కరాల నిర్వహణ కోసం పలు నిర్ణయాలు తీసుకున్నారు.

ముహూర్తం ఖరారు 2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయించారు. ప్రతీ 12 ఏళ్లకు ఒకసారి జరిగే పుష్కరాల కోసం ప్రభుత్వం ఏర్పాట్లు మొదలు పెట్టింది. 2015 లో ఇదే గోదావరి పుష్కరాల ప్రారంభం వేళ చోటు చేసుకున్న ఘటనలు విషాదం మిగుల్చాయి. ఈ సారి పుష్కరాల కోసం 8 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు.

## నాగేంద్రునికి నీరాజనాలు... పుట్టల దగ్గర భక్తుల వేడుకోలు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)నవంబర్ 5 : కాకినాడ జిల్లా వ్యాప్తంగా భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలుపోసి తమ భక్తిని చాటుకొన్నారు. భక్తి శ్రద్ధలతో పుట్టల కోసం ఎగబడిన భక్తులకి చెద పురుగులు నిర్మించిన "పుట్టలు" కానరాక తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. దేవుడు ఇచ్చినంతలో తృప్తి చెంది కానరాని కొలుగుళ్ళో వరి పిండితో కోలుగును కోలువ చేసి పసుపు, కుంకుమ, కొలువులకు అర్ధి, భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పంచమిని పలువురు భక్తులు నిర్వహించారు.

## సీఎం టెలీ కాన్ఫరెన్స్ పై మంత్రి సుభాష్ స్పందన



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురంనవంబర్ 4..నిజం చెపుతాం న్యూస్..రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను సీఎం చంద్రబాబు ఎమ్మెల్సీ ఓటింగ్ నమోదు శాతం విషయంలో అలసత్వం వహించవద్దని టెలికాన్ఫరెన్స్ లో చెప్పిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. పార్టీ అధినేతగా,ఒక తండ్రి సమాన హోదాలో సీఎం ఆదేశాలు తనకు శిరోధార్యం అని,ఈ విషయంలో సాక్షి ఛానల్ అత్యుత్సాహంతో వ్యవహరించిందని వ్యంగ్యంగా పేర్కొన్నారు. లేనిది ఉన్నట్లుగా , మసి పూసి మారేడు కాయ చేసే వైసీపీ శ్రేణులు ఇకనైనా ఈ ధోరణి మానుకోవాలని మంత్రి స్పష్టం చేసారు. ఇంతవరకు 26 శాతం ఉన్న ఓటింగ్ శాతం ఒక్కసారిగా 41శాతానికి పెరిగిందని తెలిపారు.సీఎం చంద్రబాబు సమర్థత గల నేత అని, ఆయనకు అన్ని విషయాలు తెలుసునని అన్నారు.సీఎం చంద్రబాబు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తారని, పార్టీపరంగా, వ్యక్తిగతంగా విలువైన సలహాలు ఇస్తారని పేర్కొన్నారు. కాని మాజీ సీఎం జగన్ మాత్రం అవసరం తీరిన తర్వాత కుటుంబ సభ్యులను బయటకు తరిమేసే వ్యక్తి అని విమర్శించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

కాకినాడ, నవంబర్ 5 (నిజం ప్రతినిధి):



కాకినాడ టూటౌన్ ఓవర్ బ్రిడ్జి క్రిందగల శ్రీగాటిలమ్మవారి ఆలయం వద్ద నాగుల చవితిని పురస్కరించుకుని ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆలయం వద్ద వేళంగికి చెందిన శిల్పి కోదండరామ చే పుట్ట వేయించారు. తెల్లవారుజాము నుండి పెద్దసంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పుట్టలో భక్తులు స్వామివారికి అత్యంత ప్రీతి కరమైన ప్రసాదాలు, ఆవుపాలు వేసి పూజలు చేసారు. ఆలయాని కి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. పూజ చేసుకున్న భక్తులకు ఆలయ కమిటి ప్రసాదం పంపిణీ చేసింది. ఈసందర్భంగా సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ మాట్లాడుతూ ఆలయ వద్ద ప్రత్యేకంగా పుట్ట వేయించడం జరిగిందని, భక్తులు విశేషంగా తరలివచ్చి స్వామివారికి పూజలు చేసుకుంటున్నారని తెలిపారు.

## రైతు,కార్మిక రాజ్యాంగ హక్కులకై ఉద్యమించండి



కాకినాడ నవంబర్ 5 (నిజం ప్రతినిధి): కార్మికులు, రైతుల డిమాండ్లపై, మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26వ తేదీన కాకినాడ కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కచేరిపేట సిఐటియు కార్యాలయం నందు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ,ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల అప్పారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేవస్ శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి మడికి సత్యం మాట్లాడుతూ ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26,000 చెల్లించాలని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, అసంఘటితరంగ కార్మికులైన భవన నిర్మాణ కార్మికులు, ఆటో, హమాలి, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సామాజిక భద్రత చట్టాలను అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు వేతనం 600 చెల్లించాలని, బడ్జెట్లో కేటాయింపులు పెంచాలని, ఢిల్లీలో రైతాంగ పోరాటం సందర్భంగా మోడీ ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీ పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, మహిళలపై అత్యాచారాలను అరికట్టాలని, నిత్యావసరాల సరుకుల ధరలు తగ్గించాలని, మూసివేసిన పరిశ్రమలు తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 18 లక్షల పోస్టులను భర్తీచేయలని, పరిశ్రమల్లో భద్రతా తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులకు బకాయి వేతనాలు చెల్లించి, ప్రతీనెలా 5 వతేదిలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## బహిరంగ ప్రదేశాల్లో ఉమ్ము వేయడం వలన వ్యాధులు సోకే అవకాశం




కాకినాడ, నవంబర్ 5 (నిజం ప్రతినిధి):

కాకినాడ, నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లో ఐడిఎ ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మటం వలన కలిగే ఆరోగ్య ప్రమాదాల గురించిన అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా గోడ పత్రిక ని ఆవిష్కరించి వచ్చిన వారందరికీ పంపిణీ చేసారు.ఈ సంధర్భంగా రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"మనందరం తిరిగే ప్రదేశాలలో బహిరంగ గా ఉమ్మి వేయడం వలన పలు రకాల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని,కరోనా సమయం లో ఇలా బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం వలన కరోనా వ్యాప్తి చాలా తీవ్రతరమైన విషయాన్ని గుర్తుచేశారు.ఈ కార్తీక మాసం లో చాలా మంది అయ్యప్ప మాలలు, శివ మాలలు, ధరించిన స్వామలు పాదరక్షలు లేకుండా నడుస్తుంటారని,ఇలా బహిరంగ ఉమ్మటం వలన వారికి ఇబ్బంది కలుగుతుందని గుర్తించాలని కోరారు. ఇలా ఏ విధంగా చూసినా బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం మంచిది కాదని అన్నారు. డా నాగేంద్ర మాట్లాడుతూ" బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయడం పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని,బహిరంగ ప్రదశాలలో ధూమపానం మద్యపానం ఎంత ప్రమాదకరమో ఇది కూడా ప్రజల ఆరోగ్య పరంగా అంతే ప్రమాదమని అన్నారు. ఈ కార్యక్రమం లో డా సాయికార్తీక్ డా స్వరూప్ డా చైతన్య డా సిరాజ్ భవాని తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి రోబోటిక్ సేవలు




కాకినాడ, నవంబర్ 5 (నిజం ప్రతినిధి): స్థానిక దేవాలయం వీధి సిద్ధార్థ హాస్పిటల్ నందు రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్స సేవలు మంగళవారం ప్రారంభిస్తున్నామని ప్రముఖ ఆర్తో సర్జన్ వైద్య నిపుణులు డా. ఆదిత్య కృష్ణ తెలిపారు.2000 కు పైగా మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు, 1000 కు పైగా ఆసియా స్పెసిఫిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు, 200 కు పైగా సెర్మిక్ కోటెడ్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు, డాక్టర్ ఆదిత్య కృష్ణ అనుభవం వ్యక్తం చేశారు. మిస్సో రోబోటిక్ సిస్టం అనేది ఒక ఫుల్లీ ఆక్టివ్ రోబోటిక్ సిస్టం అని, ఇటువంటి ఆధునిక టెక్నాలజీ మన ఉభయగోదావరి జిల్లాల్లో ప్రప్రథమమని తెలిపారు. కీళ్ల మార్పిడి రంగంలో రోబోటిక్ ఒక సంచలనామని అటువంటి సేవలు మన కాకినాడకు తెచ్చినందుకు చాలా ఆనందకరంగా ఉందని వ్యక్తం చేశారు. రోబోటిక్ టెక్నాలజీ వల్ల సర్జరీ యొక్క ఖచ్చితత్వం పెరుగుతుందని, అంతేకాక మానవ తప్పిదం తగ్గుతుందని తెలిపారు. ఈ రోబోటిక్ విధానం వల్ల కండ కోత తక్కువగా ఉంటుందని దానివల్ల నొప్పి తక్కువగా ఉండి రికవరీ వేగంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆపరేషన్ కి ముందుగా మోకాలికి సిటీ స్కానింగ్ చేసి, ఆ సిటీ స్కానింగ్ లో ఎలా ఆపరేషన్ చేయాలో సర్జన్ ప్లాన్ చేసి ఆ ప్లాన్ ను రోబో లోకి పంపిస్తారు. రోబో ఆ ప్లాన్ ను కచ్చితంగా నిర్వహిస్తుంది. రోబోట్ యొక్క ఖచ్చితత్వం, సర్జన్ యొక్క నైపుణ్యానికి తోడ్పడుతుందని, అంతేగాని రోబో ఆపరేషన్ లో సర్జన్ ని తోసిపుచ్చలేదని డా. ఆదిత్య కృష్ణ వివరించారు. కాకినాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ రోబోటిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ఇటువంటి రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జరీ కోసం హైదరాబాద్, విజయవాడ వంటి వివిధ ప్రదేశాలకు వెళ్ళనవసరం లేదని తెలిపారు.

## మహిళా రక్షక్ వాహన సేవలు ప్రారంభం




కాకినాడ, నవంబర్ 5 (నిజం ప్రతినిధి) : కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం నందు, మహిళా రక్షక్ వాహన సేవలను జండా ఊపి ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ప్రారంభించారు.ఈ మహిళా రక్షక్ వాహనాలు అన్ని పోలీస్ స్టేషన్లోనూ ఉంటాయని, ఈ వాహనాలతో మహిళ కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ ప్రతి రోజూ ఉదయం నుండి సాయంత్రం వరకు స్కూల్, కాలేజ్, హాస్టల్స్, పార్కులు దేవాలయాలు, పాఠశాలలు ప్రారంభించే సమయంలోను మరియు పాఠశాలలు వదిలిన తర్వాత స్కూల్ పిల్లలు మహిళలు ఇంటికి వెళ్లే సమయంలో రక్షణగా ఉంటారని మరియు పై ప్రాంతాల్లో పర్యటిస్తూ వారికి రక్షణగా నిలుస్తారని తెలియజేశారు.మహిళలకు, విద్యార్థిని, విద్యార్థులకు ఏ విధమైన సహకారం కావాల్సిన డయల్ 112 / 100 లేదా కాకినాడ జిల్లా ఎస్పీ వాట్సాప్ హెల్ప్ లైన్ నెంబర్. 9494933233 కు ఫోన్ చేసి మహిళా రక్షక్ సహకారం, సేవలు పొందవచ్చునని, ఈ మహిళా రక్షక్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని, ఏ సమయంలో అయినా, జిల్లాలోని ఏ ప్రాంతం నుండి అయినా పై నెంబర్లకు ఫోన్ చేసి సహకారం పొందవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ ఎం జె వి భాస్కరరావు అదనపు ఎస్పీ (ఏ ఆర్) ఎస్. శ్రీనివాసరావు, కాకినాడ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీ ఆర్. రామచంద్రరావు, డిఎస్పి శ్రీ చంద్రశేఖర్, ఆర్ ఐ, మహిళా సబ్ ఇన్స్పెక్టర్లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడిఆర్ బాండ్ల కుంభకోణంపై విచారణ చేపట్టి దోషులను శిక్షించాలి



మంత్రివర్యులు నారాయణకి వినతిపత్రం అందజేసిన మల్లిపూడి తుమ్మలలి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)నవంబర్ 5: గత వైసిపి ప్రభుత్వ హయాంలో కాకినాడ నగరంలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణం పై సమగ్ర దర్యాప్తు విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని కాకినాడ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కాకినాడ జిల్లా ఇన్చార్జ్ పొంగురు నారాయణకి తెలుగుదేశం పార్టీ నాయకులు, గత పాలకులు చేసిన అవినీతిపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లిపూడి వీరు తుమ్మల రమేష్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి టీడీఆర్ బాండ్ల రూపంలో కాకినాడ కార్పొరేషన్ నిధులను సుమారు 500 కోట్ల రూపాయలు దోచుకున్నాడని, సురేష్ నగర్ నందు మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన భూమిపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేసి కోట్ల రూపాయలు దోచుకున్నాడని, అదే విధంగా దుమ్ములపేట ప్రాంతం నందు ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిపై సుమారు 251 కోట్ల రూపాయల టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేయించి కాకినాడ నగర ప్రజల కష్టార్జితాన్ని ద్వారంపూడి దోచుకున్నాడని అంతే కాకుండా ఇళ్ల స్థలాల భూ సేకరణ మరియు ఫిల్లింగ్ పేరుతో ప్రభుత్వ సొమ్ములను కాజేసాడని, స్మార్ట్ సిటీ నిధులు కార్పొరేషన్ నిధులను ఇష్టానుసార రీతిలో దుర్వినియోగం చేసి దోచుకున్నారని వీటన్నిటిపై సమగ్ర విచారణ చేపట్టి దోషులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, దండుప్రోలు నాగబాబు, పంతాడి రాజు, మల్లాడి గంగాధరం, పలువురు నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కేంద్రాలు రిజిస్ట్రేషన్ తప్పనిసరి



జిల్లా పర్య వేక్షణాధికారి - వై.చంద్ర శేఖర్

నిజం చెపుదాం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబర్ 5: బాలల సంరక్షణ కేంద్రాలు నడుపుతున్న సంస్థలకు మరియు వ్యక్తులకు తెలియజేయునదేమనగా జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 మరియు సవరించబడిన చట్టం 2021 లోని సెక్షన్ 41 ప్రకారం మరియు జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) నిబంధనలు 2016 మరియు సవరించబడిన నిబంధనలు 2022 లోని నిబంధన 21 ప్రకారం, 'రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల' కొరకు మరియు 'చట్టంతో విభేదించబడిన పిల్లల' కొరకు, పూర్తిగా కానీ, పాక్షికంగా గాని, ప్రభుత్వం చేతగాని, ప్రభుత్వేతర సంస్థల చేతగాని, కేంద్ర ప్రభుత్వం నుండి లేదా రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు పొందడం ద్వారా కానీ, ప్రభుత్వ నిధులు లేకుండా కానీ, నడుపబడుతున్న బాలసంరక్షణ కేంద్రాలన్నీ, ఇతర ఏదైనా చట్టం క్రింద లైసెన్సు తీసుకున్నప్పటికీ, జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం 2015 లోని సెక్షన్ 41 క్రింద తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా సంచాలకులు, బాలల సంక్షేమము మరియు సంస్కరణల సేవల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఈనెల 22వ తేదీన ఈనాడు దినపత్రికతో పాటు, ఆంగ్ల దిన పత్రిక "ఇండియన్ ఎక్స్ప్రెస్ "లో ప్రకటనను జారీ చేసారు.

# చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి:భాత్ ఆదివాసీ పార్టీ



నిజం చెపుదాం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 5 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు డిమాండ్ చేసారు. స్థానిక గిరిజనులకి శత శాతం ఉద్యోగ కల్పన గల జిఓ3 ని సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరకులో, కురుపాంలో జిఓ3 తీసుకొని వచ్చి స్థానిక గిరిజనులకి ఉద్యోగ నియామకాలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ ప్రకారం త్వరలో ప్రకటించే మెగా డీఎస్సీ లో పోస్టులు ఉండాలని,జిఓ3 సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత జిఓ3 మీద రివ్యూ పిటిషన్ కొనసాగుతుంది, కనుక షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉపాధ్యాయ నియామకాలను స్పెషల్ డిఎస్సి గా ప్రకటించాలని, అవసరమైతే కోర్టుకెళ్తామని కూడా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంత నియామకాల చట్టాన్ని తయారుచేసి స్థానిక గిరిజనులకి ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చు,ఈ విషయంపై తెలుగుదేశం,జనసేన,బిజెపి ఆదివాసీ నాయకులు మరియు ప్రతిపక్షం ప్రజల పక్షమని మర్చిపోకుండా పాడేరు,అరకు ఎమ్మెల్యేలు,అరకు ఎంపీ,మిగతా మండలాల ఎంపీపీ,జెడ్పీటీసీలు,సర్పంచ్లు, ఎంపీటీసీలు మిగతా ప్రజా ప్రతినిధులు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని రావలని, లేదంటే ఆదివాసీ సమాజానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.

# సర్పంచ్ వనపల కాసులమ్మ సారాధ్యంలో మంచినీటి కుళాయిల ప్రారంభం



నిజం చెపుతాం: న్యూస్ గూడెం కొత్త విజయం మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (నవంబర్ 5) అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచులా పంచాయతీలో పలు గ్రామాలలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ వైసిపి నాయకులు కూటమి నాయకుల సమక్షంలో మంచినీటి కుళాయిలను ప్రారంభించారు. ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, వార్డు సభ్యులు వంతల చిలకమ్మా, కొర్ర రఘునాథ్,వైసిపి నాయకులు గెమ్మెలి జోగిరాజు,వనపల రాజేష్,కంకిపాటి నడిపి పడాల్,ఎస్ లక్ష్మణ రావు,అరడ సత్తిబాబు,జానకిరామ్,నర్సి కృష్ణ, కూటమి నాయకులు పి కొండబాబు,గొర్లె వీర వెంకట్,కొయ్యం శీ,భూపతి పాల్గొన్నారు.

# ఏజెన్సీ ఉపాధ్యాయ ఉద్యోగుల సాధన కోసం... ఆదివాసుల ఆవేదన దీక్ష...



నిజం చెపుతాం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (నవంబర్ 5 )

గూడెం కొత్త వీధి మండలం, రింతాడబీ ఆదివాసి నిరుద్యోగుల ఆవేదన దీక్ష ను గూడెం కొత్త మండలం, రింతాడ జంక్షన్ వద్ద మొదటి రోజు ఆదివాసి ఆవేదన దీక్ష కార్యక్రమం ను మండలంలో ఉన్నటువంటి నిరుద్యోగులు అందరు కూడా వచ్చి దీక్ష శిబిరాన్ని ఘనంగా దిగ్విజయంగా చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా పలు డిమాండ్లను ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగింది కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి ఆదివాసి నిరుద్యోగ యువకులు సోమేష్ కుమార్, నారాయణరావు, సీమన్,గాబ్రియల్,రాజబాబు, గోపాలరావు,విష్ణుమూర్తి, మధుసూదన్ రావు, బాలకృష్ణ,దారబాబు, జోగేశ్వరరావు,అప్పారావు,బీజేపీ పార్టీ అరుకు పార్లమెంట్ కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కిరి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 20కోట్ల 80 లక్షల రూపాయిల సోలారు కుంభకోణందార్లకు కూడా అండగా ఉంటారా ?



పాడేరు ఎమ్మెల్యే కు సూటిగా ప్రశ్నించిన దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు

నిజం చెపుదాం న్యూస్ గూడెం కొత్తవిది ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా( నవంబర్ 5)

గత ప్రభుత్వ కాలంలో 20కోట్ల 80 లక్షల రూపాయల సోలారు కుంభకోణందార్లకు కూడా అండగా ఉంటారా ఎమ్మెల్యే గారు అంటూ దేవరాపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుకు సూటిగా ప్రశ్నించారు. 2014-19 మధ్య కాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వం కరెంటు లేని గ్రామాలకు సోలార్ ప్లాంటేషన్లను ఇవ్వడం జరిగింది,ఆ తర్వాత ఆయా గ్రామాలకు అంచెలంచెలుగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు.గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హాయంలో సోలార్ ప్లాంటేషన్లు ఉన్న గ్రామాల్లోకి కొంతమంది వైఎస్ఆర్ పార్టీకి చెందిన నాయకులు చొరబడి,ఆయా గ్రామాల ఆదివాసులను లోబర్చుకొని, ప్రలోభాలకు గురిచేసి పెద్ద ఎత్తున సోలార్ ప్లేట్లను,బ్యాటరీలను తీసుకొచ్చి అదే ముఠాలో సభ్యుడైనా ఒక సర్పంచ్ గ్రామంలో ఉంచి రాజమండ్రికి చెందిన వ్యాపారులకు అమ్మినట్లు తెలిసింది.ఈ సోలార్ కుంభకోణం సుమారు 20 కోట్ల 80 లక్షలు రూపాయలుగా అంచనా.మీకు చిత్తశుద్ధి ఉంటే ఈ మండలం మీద మీకు అభిమానం ఉంటే ఈ కుంభకోణం పై విచారణ చేయించి దోషుల్ని పట్టుకోవాలని,అలాగే గత ప్రభుత్వ ఆయాంలో జరిగిన అభివృద్ధి పనులు కూడా ఏమేమి చేసారో చెప్పాలని కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలే అయ్యిందే,అప్పుడే విమర్శలు మొదలు పెట్టేశారు. ఇక్కడ విమర్శలు చేయడం కాదు,మీకు చేతనైతే అసెంబ్లీకి వెళ్లి ఆదివాసి సమస్యలపై గళమెత్తండి, అంతేకానీ చౌకబారు విమర్శలు చేసి సమాజంలో చులకన కాకండి.మీ చుట్టూ ఉన్న వాళ్ళలో ఎంతమంది నిజాయితీపరులో ముందు తెలుసుకొండని హితవు పలికారు.

# రైతు, కార్మిక రాజ్యాంగ హక్కులకై ఉద్యమించండి



నవంబర్ 26 దేశవ్యాప్త ఆందోళనలకు రైతు, కార్మిక సంఘాల పిలుపు....

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా) కచేరిపేట నవంబర్ 5 : కార్మికులు, రైతుల డిమాండ్లపై, మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26 వ తేదీన కాకినాడ కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కచేరిపేట సిఐటియు కార్యాలయం నందు మంగళవారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల అప్పారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేఎస్ శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి మడికి సత్యం మాట్లాడుతూ, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా కనీస వేతనం 26,000 చెల్లించాలని, ప్రతీనెలా 5 వతేదిలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనకోసం నవంబర్ 26వ తేదీన పెద్దాపురం ఆర్డీవో మరియు కాకినాడ కలెక్టరేట్ వద్ద జరిగే ఆందోళనలో కార్మికులు, ఉద్యోగులు, రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని డిమాండ్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఏ ఐ ఎఫ్ టి యు నాయకులు బొత్స యేసు, సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, రూరల్ కన్వీనర్ టి రాజా, ఏపీ పంచాయతీ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కన్వీనర్ మెడిశెట్టి వెంకట రమణ, ఎఐసీసీటియు నాయకులు నరసరాజు సన్నాహక సమావేశంలో పాల్గోన్నారు.

# ఆదివాసి నిరుద్యోగ యువత చేపట్టిన ఆవేదన దీక్ష కు మద్దతు తెలిపిన ఉపాధ్యాయుల సంఘాలు



నిజం చెపుతాం న్యూస్ గూడెం కొత్త వీధి మండల అల్లూరి సీతారామరాజు జిల్లా( నవంబర్ 5)

తేదీ 5.11.2024 న. జీకే వీధి మండలం రింతాడ గ్రామంలో గిరిజన ఆదివాసి నిరుద్యోగ యువతలి చేపట్టిన 48 గంటల ఆవేదన దీక్షకు సంఘీభావం తెలుపుటకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో తరలి వెళ్తున్న జీకే వీధి మండల లిఉద్యోగ,ఉపాధ్యాయ మిత్రులు 100% ఉద్యోగులు గిరిజన ఆదివాసి అభ్యర్థులకే భర్తీ చేయాలి అలాగే జీవో నెంబర్ 3, ని పటిష్టంగా అమలు చేయాలి అంటూలిజై ఆదివాసి.. అంటూ ముందుకు సాగారు

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



జీవో నెంబర్ 3 అమలు చేశాకే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయండి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పాడేరు శాసన సభ్యులు అల్లూరి జిల్లా అధ్యక్షులు గౌ''శ్రీ మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారు, బి నిజం చెపుదాం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా( నవంబర్ 5) ఈరోజు పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న,బి ఎమ్మెల్సీ డా'' కుంభ రవిబాబు :-లి అల్లూరి జిల్లా అధ్యక్షులు పాడేరు శాసన సభ్యులుబి గౌ''శ్రీ.మత్స్యరాస విశ్వేశ్వర రాజు అరకు పార్లిమెంట్ సభ్యురాలుబి శ్రీమతి డా'' తనూజ రాణి లిమత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయకుడు చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారానికి ముందు ఏజెన్సీ అరకు ప్రాంతం వచ్చి బహిరంగ వేదికగా గిరిజన ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ వంతలా బాబూరావు, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు కిల్లు కోటి బాబు, కూడా సురేష్ కుమార్, మాజీ జెడ్పీటీసీ కొర్ర కాసులమ్మా, మాజీ సర్పంచులు శరభ సూర్యనారాయణ, మినుముల కన్న పాత్రుడు, కూడా సుబ్రహ్మణ్యం, జామిగూడ సర్పంచ్ భుటారి వెంకట రావు, నాయకులు సుభాష్ తదితరులు పాల్గొన్నారు

# వేతనాలు ఇప్పించండి మహాప్రభో!



తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట)నవంబర్ 5..నిజం చెపుతాం న్యూస్.

తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంగంపేట 104 సిబ్బంది రంగంపేట వైద్యాధికారిణి డాక్టర్ బి. వి. ఎస్ .లక్ష్మి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ... తమకి 3 నెలలు గా వేతనాలు లేక కుటుంబాలను పోషించటం చాల కష్టం అవుతుంది అని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా ధనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని కోరారు.డి.యస్సి ద్వారా నియమితులయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి అని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లో 104 సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెట్ల రాంబాబు డ్రైవర్ లు గొర్రెలా కాంతారావ్,డేటాఎంట్రీ ఆపరేటర్లు బత్తిన అనిల్ కుమార్,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నల్లమిల్లి ఆదిరెడ్డి

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)నవంబర్ 5..నిజం చెపుతాం న్యూస్..

తూర్పు గోదావరి జిల్లా అనపర్తి గ్రామానికి చెందిన నల్లమిల్లి ఆది రెడ్డి కి ఇండియన్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ,నియాతులయ్యారు. అలాగే బిక్కవోలు మండలం కాపవరం గ్రామానికి చెందిన పిడక లక్ష్మణ గాంధీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా , అనపర్తి గ్రామానికి చెందిన సత్తి దివ్య కి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా మరియు బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామానికి చెందిన డాక్టర్ నల్లమిల్లి అనిల్ కుమార్ రెడ్డి నీ రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా నియమితులైనట్లు ఢిల్లీ నుండి జాతీయ జనరల్ సెక్రటరీ భూపేంద్ర కుమార్, జాతీయ అధ్యక్షుడు అభయ్ కుమార్ లు ప్రకటించారు.ఈ సందర్భంగా నల్లమిల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ... 13 మే 2020 నుండి ఫార్మసీ రంగా అభివృద్ధి కొరకు రాష్ట్ర అధ్యక్షుడు గా అనేక కార్యక్రమాల్లో పాల్గొని ఫార్మసిస్టుల యొక్క సమస్య లను వినతి పత్రాలు ద్వారా రాష్ట్ర ప్రజా ప్రతినిధులకు నాయకులకు అధికారులకు అందజేసి సమస్య పరిష్కరించడం జరిగిందని మరియు తమకు లభించిన ఈ అవకాశం ద్వారా రాష్ట్ర స్థాయిలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ మరియు ఫార్మసీ విభాగం లో చదువుతున్న విద్యార్థులు, ఫార్మాసిస్ట్ లు, ఫార్మా కంపెనీల్లో పనిచేస్తున్న మరియు వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి ఫార్మసిస్టుల వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. అదే విదంగా రాష్ట్రం లో గల ఫార్మా కంపెనీల్లో ఫార్మసీ కోర్స్ స్థానికంగా చదివిన వారికి తప్పనిసరిగా ఉద్యోగ అవకాశం కలిపించేలా, ఫార్మసీ స్టోర్స్ లో రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్ లే ప్రోపరేటర్ గా ఉండే మెడికల్ షాప్ లో అన్ని విధాలుగా సహాయ సహకార లు అందేలా కృషి చేస్తాము అని మరియు ఫార్మసీ వాళ్ళకి ఫార్మా కంపెనీ లో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశం కలిపించేలా కృషి చేస్తానన్నారు.ఆన్లైన్ మెడిసిన్ ని రద్దు చేసే విధంగా కృషి చేయడం , ఫార్మసీ రంగానికి మరెన్నో సేవలు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే శ్రీ నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి ,మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి,నల్లమిల్లి శేషారెడ్డి తదితరులు ప్రముఖులు వీరిని అభినందించారు.

# భద్రతలేని పారిశుద్ధ్య పరికరాలకు కాళ్లు వస్తున్నాయి



ఏలూరు నవంబర్ 5( నిజం పత్రిక ప్రతినిధి): ఏలూరు నగరపాలక సంస్థ లక్షలాది రూపాయలు ప్రజాధనం వెచ్చించి కొనుగోలు చేసిన పారిశుధ్య పరికరాలు పరుల పాలవుతున్నాయి. పారిశుధ్యం పనులను పర్యవేక్షించే ఇన్ స్పెక్టర్ ల పర్యవేక్షణ లోపం కారణంగా పారిశుధ్య పరికరాలకు కాళ్లు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం పాడైన, ఉపయోగించని, పరికరాలను కార్పొరేషన్ షెడ్ కు తరలించాలి. అలా కాకుండా వాటిని ఆయా డివిజన్లలోని బహిరంగ ప్రదేశాల్లో పెట్టడంతో అవి అక్రమార్కుల పరం అవుతున్నాయి. పారిశుధ్య విభాగం అధికారులు స్పందించి పరికరాలు పరుల పాలవకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వివరాల్లోకి వెళితే....

వైసిపి ప్రభుత్వం హయాంలో గత ఏడాది లక్షలాది రూపాయలు బియ్యంతో స్టీల్ స్టాండ్ డస్ట్ బిన్ లు నగరంలోని 20 ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. ఒక్క నగరపాలక సంస్థ కార్యాలయంలో తప్ప, ఎక్కడా కనిపించడం లేదు. కొన్ని దొంగల పాలు కాగా, మిగిలినవి కనిపించడం లేదని పారిశుధ్య సిబ్బందిలో చర్చ జరుగుతోంది. తొలగించిన స్టీలు డబ్బాలు, స్టాండ్లు అపహరణకు గురయ్యాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

-డివిజన్ సంతాన వేణుగోపాలస్వామి గుడి వద్ద నేతల విగ్రహాల వెనుక పాడైన, పారిశుధ్య ట్రాలీలు, పడేస్తున్నారు.అక్కడ పెట్టిన పరికరాలకు భద్రత లేక ఒక్కొక్కటిగా స్క్రాప్ షాపులకు తరలిపోతున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.నగరంలో 20 కి పైగా డివిజన్లలో ఇదే పరిస్థితి నెలకొందనే చర్చ జరుగుతోంది. పారిశుధ్య విభాగం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా డివిజన్లో ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి ఎన్నికల కోడ్ అమలు



ఎన్నికల ప్రవర్తన నియమామలని అనుసరించడం జరుగుతుంది.

తూర్పుగోదావరి జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలు

ఓటు హక్కు వినియోగించుకోనున్న 2,893 మంది ఉపాధ్యాయులు

కరెక్టర్ పి. ప్రశాంతి

తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)నవంబర్ 5..నిజం చెపుతాం న్యూస్..

తూర్పు గోదావరి పశ్చిమ గోదావరీ జిల్లా ఉపాధ్యాయ శాసన మండలి ఉప ఎన్నికల షెడ్యూలు ను ఎన్నికల కమిషన్ ప్రకటించిన దృష్ట్యా నవంబర్ 4 నుంచి జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.మంగళవారం సాయంత్రం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి టి. శ్రీరామచంద్రమూర్తి లతో కలిసి పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. పూర్వపు ఉభయ గోదావరీ జిల్లా పరిధిలోని టీచర్స్ ఎమ్మెల్సి స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూలు విడుదల చెయ్యడం జరిగిందని తెలిపారు. కాకినాడ జిల్లా, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గా వ్యవహరిస్తారని, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా - జిల్లా రెవిన్యూ అధికారి (డి ఆర్వో) సహాయ రిటర్నింగ్ అధికారి గా వ్యవహరిస్తారని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 20 పోలింగు కేంద్రాలలో ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకు నేందుకు ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. 18 మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో రెండు పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 2,893 మంది ఓటర్లుగా నమోదు కావడం జరిగిందన్నారు.

# జీకే వీధి మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారులు సుడిగాలి పర్యటన

నిజం చెపుదాం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా( నవంబర్ 5 )జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు (మధ్యాహ్న భోజన పథకం) గిడ్డి అప్పారావు నాయుడు, జీకే వీది మండలంలో సుడిగాలి పర్యటన చేశారు, పర్యటనలో భాగంగా %+నూ% జిహెచ్సి , పెదవలస, ఎంపీపీ ఎస్, నేరలబంధ, ఎంపీపీస్ , లక్కవరపు పేట మరియు కే.కోడిసింగి పాఠశాలలను తనిఖీ చేయటం జరిగింది, ఈ మండలంలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు సరిగా లేదని మెనూ ప్రకారం బోజనము అందించటం లేనిది గమనించి చాలా అసంతృప్తి వ్యక్తం చేశారు, జీకే వీధి మండల విద్యాశాఖధికారి పనితీరు పర్యవేక్షణలో లోపము ఉందని ఇలా అయితే చర్యలు తప్పవని, సమయం పూర్తయిన రాగి పిండి నీ ఉపయోగించటం గుర్తించారు, అలాగే సమయానికి గుడ్లు సరఫరా జరగటం లేదని (%జజం%) సి సి హెచ్ లు తెలియజేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

**- జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్**



సిరిసిల్ల, నవంబర్ 5(నిజం చెపుతాం)సిరిసిల్ల అర్బన్ చంద్రంపేట ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాదికారి ఏ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో తెలుగు చదివిపించారు. గణితం లో పలు ప్రశ్నలను బోర్డు పై రాసి విద్యార్థులతో సమాధానం రాయించారు. విద్యార్థులను అడిగిన ప్రశ్నలకు సరిఅయిన సమాధానం విద్యార్థులు చెప్పడంతో సంతృప్తిని వ్యక్తపరిచారు.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి ఎం శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**- బద్ది పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాల నైవేద్యాలు**



వేములవాడ,నవంబర్ 5,(నిజం చెపుతాం) దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ఇష్టమైన బోనాల నైవేద్యాలు సమర్పించుకొని సేవలో తరించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో దర్శనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవో వినోద్ రెడ్డి పర్యవేక్షించారు. వారి వెంట అనుబంధ ఆలయం పర్యవేక్షకులు వెంకట ప్రసాద్, ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ , పి.ఆర్.ఓ ఎడ్ల శివ సాయి ఉన్నారు.

# మామిడిపల్లి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న కేంద్ర హోమ్ సహాయమంత్రి బండి సంజయ్



వేములవాడ,నవంబర్ 5 (నిజం చెపుతాం) వేములవాడ రాజన్న ఆలయ దత్తత దేవాలయం మామిడిపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని కేంద్ర హోమ్ సహాయమంత్రి బండి సంజయ్ ను ఆలయ అర్చకుల స్వస్తి వేదమంత్రోత్సరణలతో స్వాగతం పలికినారు.స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు.ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజేష్,ఏ ఈఓ బి శ్రీనివాస్ లతో పాటుగా బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ, చెన్నమనేని వికాస్ లు ఉన్నారు.

# 1291 రోజులుగా అన్నార్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ,నవంబర్ 5 (నిజం చెపుతాం) దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1291 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ ముందు, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు, వెంకట్రావుపల్లి వాస్తవ్యులు నక్క సంతోష శ్రీకాంత్ దంపతులు జువ్వాడి స్నేహాలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదాన కార్యక్రమంలో శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెస్ పోటీలలో ప్రతిభ చాటిన వేములవాడ శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థినిలు

- చెస్ అండర్ 17విభాగంలోఉమ్మడి జిల్లా స్థాయికి శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక




వేములవాడ ,నవంబర్ 5 (నిజం చెపుతాం) సిరిసిల్ల పట్టణంలోని మినీ స్టేడియంలో సోమవారం జరిగిన ఎస్ జి ఎఫ్. లో భాగంగా నిర్వహించినా చెస్ ఆటలా పోటీలలో వేములవాడ పట్టణానికి చెందిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు అండర్ 17 బాలికల విభాగంలో మొదటి బహుమతి పి. సాత్విక 8వ తరగతి తృతీయ బహుమతి జి.నికిత 9వ తరగతి ఉమ్మడి జిల్లా స్థాయికిఎంపిక కావడం జరిగిందని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం ముద్రకోల రాజు ప్రిన్సిపల్ సుదీష్ కుమారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీన్ అంజయ్య పి ఈ టి.లు సుధాకర్, మారుతీ ఏవో,సుధీర్ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**- సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్థులు, ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలి**

**- సీసీ కెమెరాల ఏర్పాటుకు వల్లంపట్ల గ్రామ ప్రజలు ముందుకు రావడం అభినందనియం**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

ఇల్లంతకుంట, నవంబర్ 5(నిజం చెపుతాం)ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని వల్లంపట్ల గ్రామంలో గ్రామ ప్రజాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 7 సీసీ కెమెరాలను గ్రామ ప్రజలతో కలిసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ.... సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని,గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా జిల్లాలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు.నేరాల నియాత్రణలో కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామలలో రాత్రింబవళ్లు ప్రజలకు రక్షణగా నిలుస్తాయన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ప్రజలు తప్పకుండా ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ తప్పకుండా ధరించలన్నారు. గ్రామాల్లో ఇరు వర్గాల మద్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు పరిష్కారం చేస్తాం అంటూ డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కులం పంచయాతి పేరుతో కుల బహిష్కరణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అలాంటి వారి సమాచారం పోలీస్ వారికి అందించకలని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఏదైనా సమస్య ఉంటే నిర్భయంగా పోలీస్ వారిని సంప్రదించాలని,గ్రామాల్లో గంజాయి,అసాంఘిక కార్యకలపాపై పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ మొగిలి, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# జిల్లాలోని ఉపాధ్యాయుల అసంబద్ధమైన సర్దుబాటును వెంటనే సవరించాలి

**- డిటిఎఫ్ ఇల్లంతకుంట మండల శాఖ డిమాండ్**

ఇల్లంతకుంట, నవంబర్ 5(నిజం చెపుతాం)డిటిఎఫ్ ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మండలంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదును విరివిగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు దొంతుల శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల అసంబద్ధమైన సర్దుబాటును వెంటనే సవరించాలని జిల్లా విద్యాశాఖను డిమాండ్ చేశారు. అలాగే నెలల తరబడి పేరుకుపోతున్న సప్లమెంటరీ బిల్స్ ను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదులో పాల్గొన్న రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారంగా 317 బాధితులకు సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి మాట్లాడుతూ , 5 డిఏ బకాయిలకు గాను కేవలం ఒకే ఒక డిఏ ఇచ్చి, అదికూడా సిపిఎస్ వారికి 17 వాయిదాలుగా చెల్లించడం చాలా విచారకరమని నిరసన



తెలియజేశారు.ఇట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల శాఖ అధ్యక్షులు టి.నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దొంతుల శ్రీహరి రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.రామేశ్వర్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు మధు, కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, ఎస్ . రమేష్, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల అసంబద్ధమైన సర్దుబాటును వెంటనే సవరించాలి

**- డిటిఎఫ్ ఇల్లంతకుంట మండల శాఖ డిమాండ్**

ఇల్లంతకుంట నవంబర్ 5(నిజం చెపుతాం)ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదును విరివిగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు దొంతుల శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల అసంబద్ధమైన సర్దుబాటును వెంటనే సవరించాలని జిల్లా విద్యాశాఖను డిమాండ్ చేశారు. అలాగే నెలల తరబడి పేరుకుపోతున్న సప్లమెంటరీ బిల్స్ ను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదులో పాల్గొన్న రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారంగా 317 బాధితులకు సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,5డిఏ బకాయిలకు గాను కేవలం ఒకే ఒక డిఏ ఇచ్చి,అదికూడా సిపిఎస్ వారికి 17 వాయిదాలుగా చెల్లించడం చాలా విచారకరమని నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తూముకుంట నరేందర్ రెడ్డి,దొంతుల శ్రీహరి.రామేశ్వర్



రెడ్డి,మధు, కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి,రమేష్, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకూడదు

**- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 05 (నిజం చెపుతాం)మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులకు మరోసారి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ఎఫ్ఏక్యూ నిబంధనలు పాటించాలని,గతంలో చేసిన పొరపాట్లను పునరావృతం చేయకూడదని ఆదేశించారు. కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టార్పాలిన్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. సన్నాలకు, దొడ్డు వడ్లకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.ప్రతి పీపీసీ దగ్గర అన్ని వివరాలతో బ్యానర్ ఏర్పాటు చేయాలన్నారు. బుధవారానికి అన్ని పీపీసీ లను ప్రారంభించాలని ఆదేశించారు.సన్నాలకు, దొడ్డు వడ్ల బస్తాలపై ప్రత్యేకమైన మార్కింగ్ ఉంటుందని అది పక్కాగా వేయాలన్నారు. ప్రతి చిన్న సమాచారాన్ని, ఎప్పటికప్పుడు వెబ్సైటు లో ఎంట్రీ చేయాలని సూచించారు.రైతులు వడ్లు పీపీసీ కి తెచ్చిన తర్వాత టోకెన్స్ ఇచ్చి వాటి ఆధారంగా బరువు కొలిచేందుకు చర్యలు తీసుకోవలన్నారు. రైతులు నష్టపోకుండా వారికి అన్ని విషయాలు సమగ్రంగా గైడ్ చేయాలని సూచించారు. సన్నాలకి తేమ శాతం 14 మించకూడదని, పక్కాగా చెక్ చేయాలని చెప్పారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన తర్వాత టాబ్ ఎంట్రీ చేసి,ట్రక్ షీట్ పూర్తి చేయడంతో పాటు, ఒపీఎంఎస్ లో ఎంట్రీ చేయాలన్నారు.ఎక్కడైనా పీపీసీ లలో సరిగ్గా నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు.అదేవిధంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కంప్లైంట్స్ రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. సమావేశంలో డిఆర్డిఓ పీడీ ఉమాదేవి,పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్,సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, ఏపీఎం లు, ఐకేపీ కేంద్రాల ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరు యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్.సురేందర్ కి సన్మానం చేసిన విసి. ప్రొఫెసర్ శ్రీనివాస్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 05 (నిజం చెపుతాం) ఆంగ్లంలో నవ్వుల పి హెచ్ డి చేసిన డా.ఎం.సురేందర్ మా యూనివర్సిటీ అధ్యాపకుడు వీ సీ ప్రొ శ్రీనివాస్,మా పాలమూరు యూనివర్సిటీ అధ్యాపకుడు డా .ఎం.సురేందర్ చేసిన ఆహ్లాదకర ఆంగ్ల పరిశోధన అందరికీ ఆంగ్లం నేర్పిస్తుందని ,ప్రపంచ భాష పేదోడి గొంతుల్లో వినిపించాలని అభిలషించారు. వి సి తో పిహెడ్డి అంశాన్ని పంచుకోవటం ఆనందంగా ఉంది అని, భాష నేర్పటానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని డా. ఎం. సురేందర్ అన్నారు.చిత్రంలో పి. జి. కళాశాల ప్రిన్సిపాల్ డా.మార్క్ పోలోనీయస్ గారు,అధ్యాపకులు ఉన్నారు.ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రొఫెసర్ జె. సావిత్రి గారి పర్యవేక్షణలో చేసిన ఈ పీహెచ్డీ ఎంతోమంది పేద విద్యార్థులకు ఆంగ్ల భాషను తమ గొంతులో మాతృభాషగా మారుమోగేలా చేస్తుందని డాక్టర్ ఎం సురేందర్ వర్ణించారు. మా స్నేహితుడు చేసిన పీహెచ్డీ మాకెంతో గర్వకారణంగా ఉందని 2005 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థి మిత్రులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.



# వరి ధాన్యం కొనుగోలు సెంటర్ లు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే కలెక్టర్ జిల్లా సహకార అధికారిని



చెన్నారావు పేట్ రిపోర్టర్ నవంబర్ 5(నిజం చెపుతాము )చెన్నారావు పేట్ లో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభం సోమవారం ఏర్పాటు కార్యక్రమం లో కలెక్టర్ సత్యాశారదదేవి మాట్లాడుతూ ప్రభుత్వం సన్నధాన్యం నకు 500 బోనస్ కల్పిస్తున్న సందర్భంగా రైతులు ధాన్యం ను తాలు, తేమ లేకుండా కాంటలకు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు డీసీవో నీరజ మాట్లాడు తూ రైతులకు ధాన్యంను అమ్ముకోడానికి ఒక సెంటర్ లో దొడ్డురకం రెండో సెంటర్ లో సన్నరకం అమ్ముకునే లా చర్యలు చేపట్టడం జరిగింది అని తెలిపారు ఎమ్మెల్యే మాట్లాడుతూ తాలు తేమ లేకుండా ధాన్యం ను తీసుకొని వచ్చి సరైన ధర పొందవచ్చు అని తెలిపారు అదేవిదంగా పత్తికి కూడా తేమ లేకుండా తీసుకొని వచ్చి సరైన ధర పొందాలని అని రైతు లకు తెలియచేశారు ఈ కార్యక్రమం లో చెన్నారావు సొసైటీ చైర్మన్ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు నర్సంపేట ఆర్ డి వో చెన్నారావు పేట్ ఎమ్ ఆర్ వో ఆర్ ఐ లు మరియు మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిపి లు గ్రామ పార్టీ అధ్యక్షులు అధికారులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ఇసుక క్వారీల నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

**- మహాదేవపూర్ కేంద్రంగా ఇసుకాసురుల ఆగడాలు**
**- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి**
**- ముడుపుల మత్తులో జోగుతున్న అధికారులు**
**- కొరవడిన పీఓల పర్యవేక్షణ మూడు పువ్వులు,**
**- ఆరుకాయలుగా వర్ధిల్లుతున్న అక్రమార్కుల దందా.**
**- అడుగంటుతున్న భూగర్భ జలాలు, ఆందోళనలో రైతులు.**
**ఏజెన్సీ చట్టాలకు బ్రేకులు.**





మహాదేవపూర్(భూపాలపల్లి) నవంబర్ 05(నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని గోదావరి పరిసర ప్రాంతాల్లో (పెద్దంపేట, పంకెనా మరియు మద్దులపల్లి క్వారీల్లో)ఇసుక దందా జోరుగా కొనసాగుతోంది. కొందరు అక్రమార్కులు ఇష్టానుసారం తవ్వకాలు సాగిస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారు. వీరి ఆగడాలతో భూగర్భ జలమట్టాలు దారుణంగా పడిపోతున్నాయి. ఈ దందా సాగుతున్న సమీప ప్రాంతాల్లోని వ్యవసాయ క్షేత్రాలకు నీటి కొరత ఏర్పడుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులు కాసులకు కక్కుర్తిపడి పర్మిట్ కంటే అదనంగా ఇసుక నింపి పంపుతున్నారు.

**అధికారుల కనుసన్నల్లోనే...**

ఒక అదనపు బకెట్ ఇసుక పోస్తే రూ.2000 నుంచి రూ.4వేల వరకు వసూలు చేస్తూ, సొమ్ము చేసుకుంటూ, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని గండికొడుతున్నారు. మండలంలోని ఇసుక క్వారీలకు సంబంధించి ఇద్దరు పీ.ఓ.లు పర్యవేక్షణలో ఉన్నా..! అక్రమార్కుల దందా మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది. ఇది ఇలా ఉంటే, నిత్యం వందల సంఖ్యలో అంబటిపల్లి గ్రామం లో నుండి పెద్దంపేట, పంకెన ఇసుక క్వారిలకు లారీలు వెళ్లడం ద్వారా, వాహన దారులు, దుకాణ దారులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పై ఇప్పటికే వ్యాపారస్తులు, ప్రజలు, కలెక్టర్ రాహుల్ శర్మ కు, తమ కార్యాలయం లో వినతిపత్రాన్ని అందజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి



కురవి,నిజంచెపుతాం,నవంబర్, 05: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో క్షేత్ర స్థాయిలో పారదర్శకత పాటించి అర్హులైన పేదలకు లబ్ధిచేకూర్చాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.సిపిఐ కురవి గ్రామ కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయం లో జరగగా ముఖ్య అతిధిగా పాల్గొన్న నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూంలో ఇళ్లలో జరిగిన అవకతవకలుగా కాకుండా,కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల పేరుతో ఏకపక్ష ఎంపిక చేయకుండా,గ్రామసభలు నిర్వహించి అధికారులే లబ్ధిదారులను ఎంపికచేసి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు,డిసెంబర్ 25 నుండి పార్టీ శతజయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,గ్రామ కార్యదర్శి తురక రమేష్ దూదికట్ల సారయ్య,నిలుగొ%శీ%డ నాగేశ్వ

# కురవిలో ఎస్సీ బాలికల హాస్టల్ నూతన భవనాన్ని నిర్మించాలి

**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు..**




కురవి,నిజంచెపుతాం,నవంబర్,05:ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్ నూతన భవనాన్ని నిర్మించాలని.,స్థానిక ఎమ్మార్వో సునీల్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ...నేటి విద్యార్థులే రేపటి పౌరులని గొప్పగా చెప్పుకునే ప్రజాప్రతినిధులు..ఎస్సీహాస్టల్ గర్ల్స్ విద్యార్థినిలు నివసిస్తున్నటువంటి హాస్టల్ కూలిపోయే పరిస్థితిలో ఉన్నా కూడా పట్టించుకోని ప్రజాప్రతినిధులు,అధికారులు పదవుల మీద ఉన్న శ్రద్ధ పిల్లల భవిష్యత్తు మీద లేకపోయే ప్రజా ప్రతినిధులకు ప్రశ్నించారు.కురవి మండల కేంద్రంలోని ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్ గర్ల్స్ అద్దె భవనంలో ఉంటున్నారు ఇప్పుడున్నటువంటి అద్దె భవనం కూడా కూలిపోయే పరిస్థితిలో ఉన్నది మరియు లోపల పెచ్చులూడి పిల్లల మీద పడుతూ ఉన్నది.అద్దె భవనం ఎప్పుడు కూలిపోతాదో అన్న భయభ్రాంతులతో విద్యార్థులు క్షణం క్షణం భయం తో గడుపుతున్నారు.,మరియు పిల్లలకు కూడా సరైనటువంటి టాయిలెట్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కావున తక్షణమే మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ గర్ల్స్ నూతనంగా నిర్మించాలని కోరారు.నూతనంగా నిర్మించే అంతవరకు ఇప్పుడున్న అద్దె భవనం కాళీ చేసి,వేరొక నూతన అద్దె భవనానికి షిఫ్ట్ కావాలన్నారు.ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు.లేనియెడల విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టరేట్ మరియు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు కొలిపాక వీరేందర్,నాయకులు వైష్ణవి,మానస,పావని,మౌనిక,చందు,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోలు మండల కేంద్రాన్ని సద్వినియోగం



గూడూరు ప్రతినిధి నవంబర్ 05 (నిజం చెబుతాం) రైతులు నెక్కొండలో ప్రారంభమైన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు సేవలు అందించడమే లక్ష్యంగా, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తిని విక్రయించే రైతులు తమతో ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్, పట్టాదారు పాసుపుస్తకం లేదా పహాని పట్టుకుని రావాలని కోరారు. అదేవిధంగా ప్రతి మద్దతు ధర ఎనిమిది శాతం తీయమంటే రూ.7521. 9% తేమ ఉంటే 7445. 10 శాతం ప్రేమ ఉంటే రూ. 7370 ధర ఉంటుందని తెలిపారు.

# మరిపెల్లి సాయి కుమార్ కు ఘన సన్మానం



కురవి,నిజంచెపుతాం,నవంబర్, 05: మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని రామచంద్రపురం గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన యల్లయ్య లచమ్మ దంపతుల కుమారుడు మరిపెల్లి సాయి కుమార్ తొలి ప్రయత్నం లోనే రెండో ప్రభుత్వ ఉద్యోగాలు డీఎస్సీలో 6వ ర్యాంకు ద్వారా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పిడి,గురుకులం బీసీ సంక్షేమ పిఈటీ ఉద్యోగ సాధించిన సందర్భంగా ఆదివారం మండల అధ్యక్షుడు,మాజీ జడ్పిటిసి అంబటి వీరభద్రం, నూతన మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కురవి కాంగ్రెస్ నాయకులు బాజె వీరభద్రం, బీసీ సెల్ మండల అధ్యక్షులు చిన్నం గణేష్, తులసీ తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మూడు లింగన్న నాయక్,బానోత్ ప్రసాద్ నాయక్, రేకుల తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ లాల్ నాయక్, కల్ల సతీష్ రెడ్డి,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# నినూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై పోరాడటమే అమరులకు నిజమైన నివాళి




కురవి,నిజంచెపుతాం,నవంబర్, 05: నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై పోరాటమే అమరవీరులకు నిజమైన నివాళి అని సిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ సామ పాపయ్యలు అన్నారు.అమరవీరుల సంస్మరణ సభ ల వారోత్సవాల్లో భాగంగా కురవి మండలం రాజోలు లో కామ్రేడ్ గంగుల వరదయ్య స్మారక స్థూపం వద్ద జెండా ఆవిష్కరించిన అనంతరం వారు పాల్గొని మాట్లాడుతూ..భూమికోసం,భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం దీర్ఘ కాలిక ప్రజాయుద్ధ పంథాలో పనిచేస్తూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ క్రమంలో ఎంతో మంది నాయకులు,కార్యకర్తలు తమ విలువైన ప్రాణాలను అర్పించారని అన్నారు.దేశంలో రోజురోజుకు పేదరికం పెరిగిపోతుందని కూడు,గూడు,గుడ్డ కోసం ప్రజలు ఆందోళన చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.ఫాసిస్టు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ముందుగా కామ్రేడ్ గంగుల వరదయ్య స్మారక స్థూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు గూగులోత్ కోబాల్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.పార్టీ గ్రామా కార్యదర్శి కామ్రేడ్ గండు కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా,డివిజన్ నాయకులు బట్టు చైతన్య దేబంగు బిక్షం,వెంకటాద్రి,గంగుల మల్లేశం,గంగుల వెంకటేష్,రమేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం మైబాద్ జిల్లా అధ్యక్షుడు పేరు వీరస్వామి.**



కురవి,నిజంచెపుతాం,నవంబర్, 05:మహబూబాబాద్ జిల్లాలో ఉండబడినటువంటి ఎరుకల సంఘం సామాజిక వర్గాలు చెందిన అందరూ రేపటి నుంచి ప్రభుత్వం చేపట్టనున్న కులగనన సర్వేలో ఎరుకల కులానికి చెందినవారు ప్రతి ఒక్కరూ వచ్చిన అధికారికి సర్వే పత్రంలో ఎస్టీ బ్రాకెట్లో ఎరుకల అని నమోదు చేయించుకోవాలి.మన మన జాతి లెక్కల ప్రకారం ఏడు నుంచి 8 లక్షల వరకు ఉంటామని చెబుతున్నారు.లెక్కలు పరిశీలిస్తే వాటికంటే చాలా తక్కువగా ఉంది.కాబట్టి అందరూ తప్పకుండా సర్వే పత్రంలో ఎస్టీ బ్రాకెట్లో ఎరుకలని నమోదు చేయించుకుంటే మన లెక్కలు ఏందో ప్రభుత్వానికి తేలుతాయి. తప్పకుండా అందరూ దీనిని పాటించిపాటించాలని కోరుతున్నాను.

# వరుస సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న గంగరబోయిన రఘు



మహబూబాద్ బ్యూరో,నిజంచెపుతాం,నవంబర్,05: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన, దంపతులు వనగండ్ల గుట్టస్వామి విజయ వీరిద్దరూ వికలాంగులు వీరికి ఒక బాబు పుట్టి అనారోగ్య కారణాల వల్ల వంగిపోవడం జరిగింది.,అప్పటినుండి వీరికి ఆసరాగా ఎవరులేకపోవడంతో కనీస అవసరాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందిగా ఉండటంతో సోషల్ మీడియా లో తన వరుస కథనాలతో కష్టం ఉంది,అంటే తన వంతు కృషి పట్టుదలతో దాతల సహాయం తో ముందుకు వస్తున్న కురవి కి గ్రామానికి చెందిన, ఇన్నుగ్రామ్ రఘుకు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో ఆ హృదయ విధాకర సంఘటనను చూసి చలించిపోయిన రఘు తనయెక్క ఫాలోవర్ అయినటువంటి అమెరికాలో ఉద్యోగ రీత్యా స్థిరపడి ఉండే ప్రశాంతి అనే దాత ఆర్థిక సహాయంతో వారికి కావాల్సిన వీల్ చైర్ అందించడం జరిగింది. ఈరోజుల్లో ఎవరికి వారే యమునా తీరే అనుకునే కాలంలో ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్న రఘుకు దంపతులు మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు సంతోష్,బండారి కార్తీక్,ఎర్రుల హరీష్,సురేష్,నరేష్,నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచున ఉన్న విద్యుత్ స్తంభాన్ని తీసి కొత్త స్తంభాన్ని నాటిన విద్యుత్ శాఖ...

**- "నిజం" వార్తకు స్పందించిన పట్టణ విద్యుత్ శాఖ.**
**- సైడ్ కాలువలో నాటిన విద్యుత్ స్తంభాన్ని తీసి,పక్కనే కొత్త స్తంభాన్ని నాటి%శీ%చిన లైన్మెన్ రవిశంకర్.**
**- ఎట్టకేలకు ఊపిరి పీల్చుకున్న 35వ వార్డు ప్రజలు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 5, (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలోని 35 వ వార్డు లోని వెంకటేశ్వర బజార్ నందు గల గాదే రుక్మారెడ్డి స్కూలు వెనక (మూడు బాటల రోడ్డు) పక్కన సైడ్ కాలువలో నాటిన విద్యుత్ స్తంభం 60 శాతం పక్కకు ఒరిగి%శీ% ది. పక్కనే గాదె రుక్మారెడ్డి స్కూల్, మూడు రోడ్ల లో వచ్చి పోయే ప్రజలు, వాహనాలు ఇటు విద్యార్థులకు ప్రమాదకరంగా మారిన ఈ విద్యుత్ స్తంభాన్ని మార్చాలని గతంలో" నిజం" పత్రికలో వార్తలు రావడం జరిగింది. ఈ వార్తలకు స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం కొత్త బజారు లైన్మెన్ రవిశంకర్ నాయకత్వంలో ప్రమాదపు అంచులో సైడు కాలువలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తీసి దాని ప్రక్కనే కొత్త విద్యుత్ స్తంభాన్ని నాటించారు. లైన్మెన్ రవిశంకర్ పాత స్తంభాన్ని తీయించే కాడి నుంచి మొదలుకొని కొత్త స్తంభం నాటించే వరకు తన సిబ్బందికి సలహాలు ఇచ్చారు. ప్రమాదపు అంచులో ఉన్న పాత స్తంభాలు తీయించి కొత్త స్తంభాన్ని వేయించిన ఏడి ఆపరేషన్, ఏ ఈ టౌన్, లైన్మెన్ రవిశంకర్ గార్లకు 35వ వార్డు ప్రజలు తమ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం




రామగుండం నవంబర్ 5 (నిజం చెపుతా%శీ%) బుధవారం నుండి సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ ,కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఎన్ టి పి సి మిలీనియం హాల్లో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ,రామగుండం మండల తహసీల్దార్ కుమార స్వామి, రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాజలింగు, మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య,ఎ సి పి శ్రీధర్ ప్రసాద్,టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ ఆ%శీ% జనేయులు,సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా,డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ లింగారెడ్డి శిక్షణ ఇచ్చారు.కాగా రేపటి నుండి ఇంటింటికి వస్తున్న సిబ్బందికి పూర్తి వివరాలు అందించి సహకరించాలని గృహస్థులను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ కోరారు.ఆధార్,ఆహార భద్రతా కార్డు, ధరణి తదితర వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## మహబూబాబాద్ నియోజకవర్గంలో ఉపందుకున్న భూపాల్ నాయక్ సేవలు

**- వెన్ను దన్నుగా కిసాన్ పరివార్ సీఈఓ డా.వివేక్ వితరణ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 5,( నిజం న్యూస్) మహబూబాబాద్ నియోజకవర్గంలోనినెల్లికుదురు మండలం రావిరాల గ్రామ వరద బాధితుల సహాయంతో మొదలైన కిసాన్ పరివార్ ప్రస్థానం.మహబూబాబాద్ మండలం గాంధీపురం గ్రామ విద్యార్థులకు న వ శే య ం ం . గ త ం లో మహబూబాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం.మహబూబాబాద్ జిల్లా వ్యాపితంగా కిసాన్ పరివార్ స్వచ్ఛంద సేవలు.భూపాల్ నాయక్, డా.వివేక్ స్వచ్ఛంద సేవలను కొనియాడుతున్న ప్రజలు.మేము సైతం. ప్రజల కోసం అంటున్న నవావత్ భూపాల్ నాయక్, డా. వివేక్ లు.వ్యవసాయ, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధే వారి లక్ష్యం.త్వరలో జిల్లాలో వెలుగులు నింపనున్న కిసాన్ పరివార్.మహిళ సాధికారత కోసం కుటిర పరిశ్రమలు. ఈ అభివృద్ధిలో మీరు భాగస్వామ్యం వహించాలని కోరుకున్న కిసాన్ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షుడు నవావత్ భూపాల్ నాయక్, కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేకులు కోరుతున్నారు.




## శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్‌ను వెంటనే సీజ్ చేయాలి

**- సర్వీస్ చార్జీల పేరుతో అధిక డబ్బులు వసూలు.**
**- జిఎస్టి బిల్లు ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న యజమాన్యం.**
**- ఆరోగ్యశాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా అధిక డబ్బులు వసూలు చేస్తున్న డాక్టర్, అర్జున్ రెడ్డి పై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.**
**- ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం కు సహకరిస్తున్న డీఎంహెచ్ఓ.**
**- పేద ప్రజల రక్తాన్ని జలగలు లాగా పీల్చుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.**
**- లేనియెడల రాబోయే రోజులలో హాస్పిటల్ ఎదురుగా వేల మందితోని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిక..**
**- బోడ రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడుమహబూబాబాద్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 5,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో గుండాల మురళీధర్ రెడ్డి నీ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమా రాణి లను కలిసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రులు వాటి యాజమాన్యం చేసే మెడికల్ మాఫియా గురించి వినతి పత్రం అందజేసి ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ, మహబూబాద్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో పనిచేసే డాక్టర్ అర్జున్ రెడ్డి యాజమాన్యం వారు పేద ప్రజల రక్తాన్ని పీల్చుకుని సొమ్ము చేసుకుంటున్నారు. నర్సంపేటకు చెందిన ఎర్రబెల్లి సతీష్ కారు కిరాయి డ్రైవర్ గా మహబూబాబాద్ వస్తే అతనికి కడుపునొప్పి వస్తే శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ కు తీసుకు వెళ్తే డాక్టర్ అర్జున్ రెడ్డి వివిధ రకాల టెస్టుల పేరుతో సంబంధంలేని మందులు రాసి ఆరోగ్యశాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా అధిక డబ్బులు వసూలు చేశారు. ఆ డబ్బులు చెల్లించిన తర్వాత జిఎస్టి సంబంధించిన బిల్లు కావాలని అడుగుతే దౌర్జన్యానికి పాల్పడుతున్నారని అన్నారు. జిఎస్టి బిల్లులు ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు కూడా గండి పెడుతున్నారు. అని అన్నారు, శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ కు పార్కింగ్ సౌకర్యం ఉండదు. మౌలిక సదుపాయాలు ఉండవు .సరైన మిషనరీలు ఉండవు. ఆరోగ్యశాఖ నియమ నిబంధనలు పాటించరు. అయినా సర్వీస్ ఛార్జీల పేరుతో అధిక డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఫీజుల పట్టిక కూడా హాస్పటల్లో కనిపించదు. ఇటువంటి హాస్పిటల్ ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల వేల మందితోని హాస్పిటల్ ఎదురుగా ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం అధ్యక్షుడు నరేష్ నాయక్ మహబూబాబాద్ టౌన్ ప్రెసిడెంట్ హాతిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ నూతన మండల కమిటీ

**- వాజేడు మండలంలో నూతన గ్రామపంచాయతీ మండల కమిటీ**

వాజేడు ప్రతినిధి నవంబర్ 5 నిజం చెబుతాం న్యూస్ :ములుగు జిల్లా వాజేడు మండల గ్రామపంచాయతీ మండలకమిటి అధ్యక్షతన మంగళవారం నూతనకమిటి ఏర్పడ్డ సందర్భంగా వాజేడు పోలీసు స్టేషన్ లో యస్ ఐ హరీష్ ని కలిసి గ్రామపంచాయతీ లలో సమస్యలు వివరించడం జరిగింది, దీనికి యస్ ఐ హరీష్ సానుకూలంగా స్పందించినారు, ఈ సందర్భంగా ఎస్సై హరీష్ శాలువాతో సన్మానించడం జరిగింది, కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంబాలపల్లి కొండయ్య, ఉపాధ్యక్షులు బొగ్గం బాబు, జిల్లా కమిటీ సభ్యులు పొదిల్ల సత్యనారాయణ, కార్యదర్శి బలుసుపాటి రామయ్య, మండల కమిటీ సభ్యుడు చెన్నం ఆదినారాయణ పాల్గొన్నారు.

## కేసముద్రం మండలంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం

**- పార్లమెంట్ అడ హాక్ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, బండి పుల్లయ్య.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్5,( నిజం న్యూస్)మహబాద్ నియోజకవర్గం కేసముద్రం మండలంలో టిడిపి మండల పార్టీ కన్వీనర్ ఏషబోయిన ఎల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి పార్టీ సభ్యత్వ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్లమెంట్ అదహక్ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య, మాజీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి యండి ఇమామ్ హాజరై టిడిపి సభ్యత్వ నమోదు కార్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి పుల్లయ్య మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ తెలుగువారి పార్టీ అని, టిడిపి ఆధ్వర్యంలోనే అన్ని సంక్షేమ కార్యక్రమాలకు అంకురార్పణ జరిగిందని, భవిష్యత్తులో కూడా తెలుగుదేశం పార్టీ పునర్ వైభవం వస్తుందని, ఆ విషయం తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త మనసులో ఉందని, దానిని బయటికి తీసెలా ప్రతి పార్టీ అభిమాని, కార్యకర్త క్షేత్రస్థాయి నుండి కృషిచేయాల్సిన అవసరం ఉందని, పార్టీ అభిమానులు పార్టీకి తిరిగి వచ్చి ప్రస్తుతం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకొని, పార్టీ సభ్యత్వం చేయటం ద్వారా గుర్తింపు పొంది పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా గతంలో రెండు లక్షల ఇన్సూరెన్స్ నుంచి 5 లక్షల వరకు ప్రమాద బీమా పెంచారని, చనిపోతే పది వేలు మట్టి ఖర్చులు, పిల్లల చదువు ఖర్చు కు పార్టీ సహాయం చేస్తుందని, ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు ఉన్నారని, వారిని గుర్తించి పార్టీ సభ్యత్వ నమోదు చేసి భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేసముద్రం మండల కార్యకర్తలకు ఈ సందర్భంగా బండిపుల్లయ్యపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఏషబోయిన ఎల్లయ్య తో పాటు కురవి మండల పార్టీ కన్వీనర్ పిరం వీర స్వామి, కేసముద్రం మండల గ్రామ నాయకులు మల్లేష్, ముత్తయ్య, హర్లా నాయక్, గుగులోత్ రమేష్, వాగ్యా తదితరులు పాల్గొన్నారు.




## కురవి రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**- ఎన్.వి. వేణుగోపాల చారి చైర్‌పర్సన్.**

కురవి,నిజంచెపుతాం,నవంబర్, 05:మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని రైతు వేదికలో విద్యుత్ వినియోగదారుల సధస్సు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ ఎన్.వి.వేణుగోపాల చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రజావాణిలో విద్యుత్ పునరుద్ధరణ,కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్చటం,వోల్టేజి హెచ్చుతగ్గులు,డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మ్మార్చడం, నూతన సర్వీసుల మంజూరు.అదనపు లోడ్ క్రమబద్ధీకరణ,సర్వీసు పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంతో గల బిల్లులు, కెటగిరి మార్పు.సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబందించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ పిర్యాదులు అందించవచ్చునని తెలిపారు.ఈ ఫిర్యాదులు ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం గం.1.00 వరకు స్వీకరించబడునని అన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఎన్.వి. వేణుగోపాల చారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కె. రమేష్ (మెంబర్-టెక్నికల్), ఆర్. చరణ్ దాస్ (సభ్యుడు-ఫైనాన్స్), నరేందర్ (స్వతంత్ర సభ్యుడు),ఎం.రామారావు పాల్గొంటారని తెలిపారు.

## మరిపెడ మండలంలో పలు ధాన్యం కేంద్రాలను ఆకస్మిక తనిఖీ...

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 5, (నిజం న్యూస్)జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు, డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలం, చిల్లంచెర్ల, రాంపూర్, దంతాలపల్లి, పెద్దముప్పారం,పెద్ద వంగర, లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పెద్ద వంగర అంగన్వాడి కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలని, సన్నరకం, దొడ్డు రకం, కేంద్రాలలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేపట్టాలని, రైతు యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, తదితర అంశాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని సూచించారు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మ్యచ్చర్, వచ్చే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు, ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెంటర్ నిర్వాహకులు నిర్వహించాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు, రైస్ మిల్లర్లు సహకరించాలని, జిల్లా వ్యాప్తంగా (226) కేంద్రాలు కొనసాగుతున్నాయని, పెద్దవంగర అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న పోషక ఆహార వివరాలు అడిగి తెలుసుకున్నారు, శ్యామ్, మ్యామ్, పిల్లల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్, సెంటర్ నిర్వాహకులు సంబంధిత తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు,



## సజావుగానే ధాన్యం కొనుగోళ్లు...

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్:**
**- బొప్పాపూర్ లో కొనుగోలు కేంద్రం తనిఖీ:**

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 5, (నిజం చెపుతాం)ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో సజావుగానే ధాన్యం సేకరణ కొనసాగుతుందని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్పష్టం చేశారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొత్తం ఎంత మంది రైతులు ధాన్యం కేంద్రంలో పోశారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్లు ధాన్యం సేకరించారని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు రాకుండా అన్ని వసతులు కల్పించామని తెలిపారు. రైతులందరూ తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దళారులకు విక్రయించ వద్దని ఈ సందర్భంగా అధనపు కలెక్టర్ భీమ్య నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార అధికారి రామకృష్ణ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## జన విజ్ఞాన వేదిక చెకుముకి టాలెంట్ టెస్ట్ 2024 పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల, నవంబర్ 5(నిజం చెపుతాం) జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు-2024 సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 8వ, 9వ మరియు 10వ తరగతి విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సంబంధించిన పోస్టర్ ని గ రాజన్న సిరిసిల్ల విద్యాధికారి ఏ రమేష్ కుమార్ మంగళవారం ఆవిష్కరించారు.తదనంతరం డిఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైంటిఫి క్ టెంపర్ ను కల్పించడంలో జనవిజ్ఞాన వేదిక పాత్ర చాలా ఘన నీయమైన పాత్ర పోషిస్తుందని,విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సిలివేరి సంపత్ కుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూపాఠశాల స్థాయిలో07 వ తేదీన,మండల స్థాయిలో 21వ తేదీన జిల్లా స్థాయిలో 28వ తేదీన రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 14,15,16 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల స్థాయిలో 8వ,9వ మరియు 10 వ తరగతి విద్యార్థులకు తరగతుల వారిగా విడివిడిగా టెస్ట్ కండక్ట్ చేసి ఎనిమిదవ తరగతి నుండి ఒకరిని,తొమ్మిదవ తరగతి నుండి ఒకరిని, పదవ తరగతి నుండి ఒకరిని, మండల స్థాయిలో ఈ ముగ్గురు పాల్గొంటారని తెలుగు మీడియం నుండి ముగ్గురుని అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం నుండి ముగ్గురిని ఎంపిక చేసి మండల స్థాయి పోటీ కి పంపవలసి ఉంటుందని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇవే టీములు జిల్లా స్థాయిలో రాష్ట్ర సాయిలు పాల్గొంటాయి అని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్వాడి గంగరాజు , జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం ఆంజనేయులు,జిల్లా కోశాధికారి మెడపట్ల కిషన్, జిల్లా కార్యదర్శి రాజలింగం, జిల్లా ప్రచార కమిటీ బాధ్యులు కులేరి ప్రేమ్ సాగర్ , పిట్టల దేవరాజు మరియు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## స్థానిక అవసరాలకు ఇసుక అనుమతులు ఇవ్వాలని తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత

ఇల్లంతకుంట, నవంబర్ 5(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలంలోని అన్నీ గ్రామాల ప్రజలు స్థానిక అవసరాలకు ఇసుక అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒక్క ట్రాక్టర్ ఇసుక కావాలన్న నెలల కొద్దీ వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం రోజున ఇల్లంతకుంట తహశీల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పల్లె నర్సింహారెడ్డి మాట్లాడుతూ దళారుల వద్ద కొనుగోలు చేయాలంటే ఒక్కో ట్రిప్పు 4 నుంచి 5వేల రూపాయలు చెబుతున్నారని,ఇసుక అందుబాటులో లేక నిర్మాణాలు నిలిసిపోయాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక కొరత కారణంగా మండలంలోని చాలా మంది ఇళ్ల నిర్మాణాలను నిలిపి వేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంద్ర చందన్, మనోహర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి,ఎండి సలీం,రఘు,సొల్లు శ్రీకాంత్, దాసరి ఐలేష్ తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



## నవంబర్ 19 , 20 తేదీలలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ పిలుపు**

ఇల్లంతకుంట, నవంబర్ 5(నిజం చెపుతాం )ఇల్లంతకుంట మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం రోజున నవంబర్ 19 , 20 తేదీలలో జరగనున్న రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం ఆధ్వర్యంలో కార్మిక , కర్షక , బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతుందని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు నవంబర్ 19 , 20 తేదీలలో సిరిసిల్ల పట్టణం బి.వై. నగర్ లోని షాదీ ఖానా ఫంక్షన్ హాల్ రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని ఇట్టి మహాసభల జయప్రదానికి జిల్లాలోని ప్రజలందరూ ఆర్థిక , హార్దిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో ఇల్లు లేని నిరుపేదల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ధర్నాలు, రాస్తారోకో, పాదయాత్రలు చేశాం అన్నారు. రైతులకు పండించిన పంటకు మద్దతు ధర అందించాలని కందికట్కూర్, రామోజీపేట దళితులపై దాడుల విషయంలో కానీ మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పవర్లూమ్ , బీడి , హమాలి , ఆశా , అంగన్వాడి , గ్రామపంచాయతీ , మున్సిపల్ , మధ్యాహ్నం భోజనం , షాప్ అండ్ గుమస్తా , ఉపాధి హామీ కార్మికుల , నిరుద్యోగుల , యువకుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాల ఫలితంగా ప్రభుత్వం చాలా సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించే కొరకు జిల్లా మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని మహాసభల ప్రారంభం రోజున వేలాది మందితో ర్యాలీ , బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లా నలుమూల నుంచి వచ్చే సిపిఎం ప్రతినిధులతో అనంతరం మహాసభ నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గన్నెరం నర్సయ్య గారు మాట్లాడుతూ మండలలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూం , దళితుల పై దాడుల విషయంలో ముందుండి పోరాడిన సంఘం అన్నారు. మండలంలో ఉన్న మాజీ కమ్యూనిస్టు నాయకులని కలుపుకొని ఇట్టి మహాసభల జయప్రదానికి కృషి చేస్తాం అన్నారు. అలాగే మండలంలోని ప్రతి ఒక్కరు తమ వంతు హార్థిక , ఆర్థిక సహాయ సహకారాలు అందించి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నరం నర్సయ్య, సీపీఎం జిల్లా నాయకులు సావన పెల్లి రాములు, సామ నరసింహా రెడ్డి, మంద అనిల్ కుమార్ మండల నాయకులు ప్రభాకర్, బొల్లవేని రవి, చింటు, మంద వంశి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు



## క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట....

**- షాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి**




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 05 (నిజం చెపుతాం) దేవరకద్ర నియోజకవర్గం,అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో నిర్వహించిన 68 ఎస్ జి ఎఫ్ అండర్ 17 గర్ల్స్,అండర్ 19 బాయ్స్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి, షాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు, గౌరవ ముఖ్యమంత్రి గారు చరిత్రలో ఎన్నడు లేని విధంగా 364 కోట్ల రూపాయల నిధులను క్రీడా శాఖకు కేటాయించారని, జిల్లాకు స్పోర్ట్స్ యూనివర్సిటీ, నియోజకవర్గంలో ఇండోర్ స్టేడియం నెలకొల్పేలా ప్రణాళికలు సిద్ధం చేశామని, త్వరలో గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కప్ నిర్వహించబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా గాలికి వదిలేసిందని అన్నారు.తెలంగాణ నుండి ఒలింపిక్స్ వంటి పోటీలకు క్రీడాకారులు ఎంపిక కావాలంటే గ్రామస్థాయిలోనే టాలెంట్‌ను గుర్తించడం అవసరమని పేర్కొన్నారు, సీఎం కప్ పోటీల ద్వారా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మంచి నైపుణ్యత పొందిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో, అంతర్ రాష్ట్రస్థాయిలో,ఒలింపిక్స్ లో వెళ్లే విధంగా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. క్రీడల్లో రాణిస్తే సర్టిఫికెట్ లతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందజేస్తుందన్నారు.విద్యార్థులు వ్యసనాలను బానిసలు కాకుండా విద్యతో పాటు క్రీడాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడాలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆనందాన్ని ఇస్తాయన్నారు. క్రీడాకారులు గెలుపోటములను హుందాగా స్వీకరించాలని అన్నారు, అదేవిధంగా ఇక్కడికి విచ్చేసిన క్రీడాకారులకు, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులకు, క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన అధ్యాపకులకు, కోచ్ లకు ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే జియంఆర్ గారు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అండర్ 19 కబడ్డీ విజేత మహబూబ్ నగర్ జిల్లా.రెండో బహుమతి హైదరాబాద్ జిల్లా.అండర్ 17 కబడ్డీ విజేత మహబూబ్ నగర్ జిల్లా. రెండో బహుమతి ఖమ్మం జిల్లా.

## రోడ్డుపై ధాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు

**- రేవల్లి ఎస్సై రాము**



రేవల్లి మండలం రిపోర్టర్ నవంబర్ 05 (నిజం చెపుతాం) రేవల్లి మండల వ్యాప్తంగా వరి ధాన్యం మొక్కజొన్న గింజలు రోడ్డుపై అరబోసి ప్రమాదాలకు కారణం కావద్దని రేవల్లి మండలం ఎస్సై రాము పేర్కొన్నారు. రోడ్లపై ధాన్యాన్ని ఆరబోయడం మూలంగా వాహన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే ఆస్కారం ఉంటుంది. ఒకవేళ ధాన్యాన్ని ఆరబోస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రేవల్లి మండలం ఎస్సై.

## సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

**- ఎమ్మార్వో లక్ష్మీదేవి**



రేవల్లి మండలం రిపోర్టర్ నవంబర్ 05(నిజం చెపుతాం) రేపు జరగబోయే ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ అప్రమత్తమై సహకరించాలని రేవల్లి ఎమ్మార్వో లక్ష్మీదేవి విలేకరుల సమావేశంలో ఒక ప్రకటనలో తెలియజేశారు.

## రాహుల్ గాంధీ కి స్వాగతం పలికిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 5 (నిజం చెబుతాం ) రాహుల్ గాంధీ కులగణ సమీక్ష సమావేశానికి వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిక సుధాకర్ స్వాగతం పలకడానికి రామంతపూర్ నుండి బయలుదేరారు అనంతరము బోయిన్పల్లి గాంధీ ఐడియాలజీ లో కులగన సదస్సు పోగ్రామ్ మల్కాజ్గిరి నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిని కలిసిన రాష్ట్ర ఓబిసి కన్వీనర్ ..గరిక సుధాకర్.. రామంతపూర్ డివిజన్ నాయకులు ఏరువ అశోక్.. వినేష్ . శ్రీధర్ రెడ్డి.. శ్రీలత. అనిత.. ధనుష్ . సాయి తేజ. తిలక్ .తదితరులు

## అంబర్ పెట్ డివిజన్ ప్రేమ్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: నవంబర్05( నిజం చెపుతాం ) ఈ సందర్భంగా అంబర్పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి ప్రేమ్ నగర్ లో డ్రైనేజీ సమస్యని పరిశీలించి, సంబంధిత సిబ్బందికి సమస్యను వివరించి వెంటనే సమస్యను పరిష్కరించాలని, ఎప్పటికప్పుడు నాలా పుడికతీత పనులు చేస్తుండాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, లైన్మెన్ మల్లేష్,బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, సంతోష్ చారి, స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల

### బీరప్ప గడ్డ ను మోడల బస్తీగా తీర్చిదిద్దడమే లక్ష్యం : కార్పొరేటర్ బన్నాల



చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ ప్రాంతంలో బస్తీ పర్యటన కార్యక్రమంలో భాగంగా ఈరోజు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ విస్తృతంగా పర్యటించారు బీరప్ప గడ్డ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు కోకొండ జగన్ పిట్టల రామచందర్ అభ్యర్థన మేరకు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ వివిధ శాకాల అధికారుల మరియు సిబ్బందితో కలిసి బస్తి పర్యటనలో భాగంగా పలు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కార దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించడం జరిగింది. పర్యటనలో భాగంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ గారి దృష్టికి 1)ఎలక్ట్రికల్ ఐరన్ పోల్స్ ని తొలగించి సిమెంట్ పోల్స్ వేయాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది, 2) అదేవిధంగా పోల్స్ కి పోల్స్ కి మధ్యలో చాలా దూరం ఉండి కరెంట్ తీగలు బాగా కిందికి ఉండడం చేత ఇంటర్పోల్స్ వేయాల్సిందిగా కోరడం జరిగింది, 3) బాగా దెబ్బతిన్న ఎలక్ట్రికల్ పోల్స్ ని మార్చి నూతన పోల్స్ ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది, 4) అదేవిధంగా కొన్ని వీధుల్లో వాటర్ లో ప్రెషర్ రావడంతో కొత్త వాటర్ పైపులను వేయాల్సిందిగా కోరడం జరిగింది, 5) రెండు చోట్ల చెత్త డంపింగ్ పాయింట్ గా మారిందని వాటిచోట కెమెరాను ఏర్పాటు చేయాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ గారిని కోరడం జరిగింది, 6) అదేవిధంగా రెండు వీధుల్లో సీవరేజ్ పైప్ లైన్ బాగా దెబ్బతిన్నదని నూతన సేవరేజ్ పైప్ లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు, 7) బాగా దెబ్బతిన్న సిసి రోడ్లను కొత్త సిసి రోడ్లుగా మార్చాల్సిందిగా సభ్యులు కోరడం జరిగింది,కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ పైన చెప్పిన ప్రతిపాదనలు వివిధ శాఖల అధికారులకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని వెంటనే అవన్నీటిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి సహకారంతో శాంక్షన్ చేయించి పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ,జిహెచ్ఎంసి డి ఇ వినీల్ కుమార్ గౌడ్, ఏఈ వినీత్ రావు, శానిటేషన్ సూపర్వైజర్ జగన్, వాటర్ వర్క్స్ లైన్మెన్ శ్రీశైలం, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అశోక్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ బాలరాజ్, ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ బాలు, శివరేజ్ సిబ్బంది ఉపేందర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు , టిఆర్ఎస్ పార్టీ నాయకులు మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరాపార్క్ వద్ద జరిగిన ఆటో కార్మికుల మహా ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**- మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 5 (నిజం చెబుతాం )ఈ ధర్నాలో కేటీఆర్ మాట్లాడుతూ రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రారంభమయ్యాయి. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రారంభమయ్యాయి. ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకోలే.ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము అసెంబ్లీలో చెప్పాం. ఇప్పటివరకు వారి కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోలేదు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి, నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామని, ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించాడు. కానీ గత 11 నెలల్లో వాళ్ళు చెప్పిన దానికి, చేసిన దానికి ఎంత తేడా ఉందో.. ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నా..నల్గొండ లో కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరైన కాంగ్రెస్ పార్టీ సభలో మనం బయటకు వెళితే తన్నే పరిస్థితి ఉందని స్టేజి మీదే ఒక కాంగ్రెస్ నాయకుడు చెప్తున్నాడు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కాంగ్రెసోళ్ళే అంటున్నారు..

## దివ్యాంగులు ఆత్మైస్థైర్యంతో ముందుకు సాగి అన్ని రంగాల్లో రాణించాలని - రఘునాథ్ యాదవ్



శేరిలింగంపల్లి, నవంబర్ 05 ( నిజం చెపుతాం ) : - ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం కి చెందిన దివ్యాంగుల పట్టణ సమాఖ్య సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ ని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం లో దివ్యాంగుల భవనం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ దివ్యాంగులు ఎందులో తక్కువ కాదని, అందరితో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలి, దివ్యాంగుల భవనం ఏర్పాటు విషయంలో ప్రభుత్వ అధికారులతో మాట్లాడి భవనం ఏర్పాటు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో దివ్యాంగుల సంఘం అధ్యక్షులు అశోక్ కుమార్, విజయ్ కుమార్, వెంకటేష్, సాగర్, ఫకీర్, లక్ష్మి, రాజేశ్వరి, ఊర్మిళ, సాయిబాబా తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ కు విచ్చేయుచున్న కాంగ్రెస్ అగ్ర నేత శ్రీ.రాహుల్ గాంధీ కి ఘన స్వాగతం పలకడానికి శేర్లింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



శేర్లింగంపల్లి నవంబర్5 మంగళవారం( నిజం చెపుతాం న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ప్రారంభించనున్న కులగణనపై ప్రజలు, మేధావులు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు సూచనలు స్వీకరించడానికి హైదరాబాద్ విచేయనున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత గౌరవ శ్రీ రాహుల్ గాంధీ గారికి ఘన స్వాగతం పలకడానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బేగంపేట విమానాశ్రమనికి తరలివెళ్లడం జరిగింది. కార్యక్రమంలో ఏఐపీసీ మెంబర్ అఫ్ తెలంగాణ మహమ్మద్ బషీరుద్దీన్, సయ్యద్ నవాజ్ అలీ, షేక్ ఖాజా పషా, సయ్యద్ ఇస్మాయిల్, మహమ్మద్ గౌస్ ఉద్దీన్, అబ్దుల్ ఆహాద్, మహమ్మద్ మోయిన్, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గుల మండలంలో వరుస దొంగతనాలతో జంకుతున్న ప్రజలు

**- అవగాహన కల్పించని పోలీసులు..**

మాడ్గుల నవంబర్ 05 (నిజం చెపుతాం): మండలంలో గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న వరుస దొంగతనాలతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.సంబంధిత పోలీస్ అధికారులు అవగాహన కల్పించకపోవడమే కారణమని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.అందుకు ఉదాహరణగా గత నెల నర క్రితం గుడి తండలో జరిగిన మేకల దొంగతనం,నెల రోజుల క్రితం కొలుకులపల్లిలో జరిగిన మేకల దొంగతనం,సోమవారం అప్పా రెడ్డిపల్లిలో జరిగిన గొర్రెల దొంగతనం కావచ్చు,వీటి పైన నమోదైన కేసులను సామాజిక మాధ్యమాలలో సంబంధిత పోలీసు అధికారులు వెల్లడించకపోవడంతో,ప్రజలను అప్రమత్తం చేయకపోవడంతోనే మండలంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలో జరిగే దొంగతనాలపై పోలీసులు ప్రజలను అప్రమత్తం చేయడానికి కమిషనర్ కార్యాలయం నుండి ఆదేశాలు ఉన్నప్పటికీ మండల పోలీసులు మాత్రం మాకేం సంబంధం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఈ విషయంపై సంబంధిత పోలీస్ ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి దొంగతనాలు జరగకుండా ప్రజలను అప్రమత్త చేయాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతలు పాటించాలి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 5 (నిజం చెబుతాం) నాచారం వార్డ్ కార్యాలయం నుండి ఎర్రగుంట ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ హాల్ వరకు మంజూరైన 54 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా మంగళవారం పోచమ్మ గుడి నుండి ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ హాల్ వరకు జరుగుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి సాయిజెన్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రూప వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు సాయి చంద్రశేఖర్ టేకులపల్లి రామచందర్ దాసరి కర్ణ మంగోల్ శివ విఠల్ యాదవ్ కట్ట బుచ్చన్న గౌడ్ మల్లేష్ చిలుక శంకర్ దానం వాసు కుమార్ లడ్డు కెప్టెన్ చిరు తదితరులు పాల్గొన్నారు

## స్ట్రీట్ నెంబర్ 8 లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం బానోతు పడాతీయ నాయక్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 5( నిజం చెబుతాం ) భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు బానోత్ పడతియ నాయక్ ఆధ్వర్యంలో వీధి నెంబర్ 8 లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ,గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ విచ్చేసారు , ప్రజలు పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరడానికి ఉత్సాహంగా ముందుకు వచ్చి సభ్యత్వ నమోదు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవసాని బాలచందర్,డివిజన్ ప్రధాన కార్యదర్శిలు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ జిల్లెల రవీందర్ రెడ్డి ,న్యాలకొండ సుమన్ రావు, బొమ్మగోని రఘుపతి గౌడ్, బానోతు రమేష్ నాయక్, అల్కాపురి సురేష్, తదితరులు పాల్గొన్నారు

## గంజాయిని వినియోగిస్తున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు




నవంబర్ 05 నిజం చెప్తాం ( బుగ్గారం) బుగ్గారం మండలంలోని వెల్గోండ క్రాస్ రోడ్ వద్ద సరైన సమాచారంతో బుగ్గారం మండలం వెల్గొండ గ్రామానికి చెందిన గుజ్జేటి వంశీ మరియు ధర్మపురికి చెందిన తుమ్మ ఉపేందర్ అనువారు గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా వారి వద్ద నుండి 100 గ్రాముల గ%శీ%జాయిని బుగ్గారం పోలీస్ వారు స్వాదినవరుచుకున్నారు. వివరాల్లోకి వెళితే : వెల్గొండ గ్రామానికి చెందిన గుజ్జేటి వంశీ అను అతడు గత కొన్ని నెలల నుండి గంజాయి త్రాగుటకు బానిసైనాడు, తన వద్ద ఉన్న గంజాయిని తనకు కావలసినంత త్రాగి మిగతాది ఇతరులకు అమ్మేవాడు. ఈ క్రమంలో ధర్మపురికి చెందిన తుమ్మ ఉపేందర్ అను అతనితో పరిచయం ఏర్పడినది ఇద్దరూ కలిసి వారికి కావలసినంత వారు వినియోగించి మిగతాది తమ యొక్క అవసరాలకు, జల్సాలకు గ%శీ%జాయని ఇతరులకు అమ్మేవారు. ఈరోజు కూడా ఇతరులకు అమ్మే క్రమంలో బుగ్గారం పోలీసు వారు సరైన సమాచారాన్ని తెలుసుకొని వారిని వెల్గొండ క్రాస్ రోడ వద్ద అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినారు. కేసు దర్యాప్తు చేపడుతున్నట్టు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు

## ఫుడ్ పాయిజనింగ్ బాధితులకు కార్పొరేట్ వైద్యసేవలు అందించాలని హరీశ్‌రావు డిమాండ్




జూబ్లీహిల్స్ నవంబర్ 05 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ ఫుడ్ పాయిజన్‌తో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆసిఫాబాద్ జిల్లా వా%శీ%కిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు తెలంగాణ రాష్ట్రంలో రెసిడెన్షియల్ పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం నిష్క్రియాత్మకంగా వ్యవహరిస్తోందని హరీశ్ రావు మండిపడ్డారు బాధిత విద్యార్థులకు తక్షణమే కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు11 నెలల్లో 36 మంది విద్యార్థులు చనిపోయారని అయినా ప్రభుత్వం స్పందించడం లేదని హరీశ్‌రావు విమర్శించారు ఈ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల కష్టాలను పట్టించుకోకుండా ముఖ్యమంత్రి అధికారులు రాహుల్ గాంధీ పర్యటనలో బిజీగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు.

## అంగరంగ వైభవంగా నాగుల చవితి వేడుకలు...



శేరిలింగంపల్లి, నవంబర్ 05 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ లో గల వేముకుంట లోని శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయం, లో మంగళవారం రోజు నాగులచవితి ఉత్సవాలు భక్తి శ్రద్దలతో షుమారు వెయ్యి మంది భక్తులు ఉదయం ఐదు గంటల నుండి మధ్యాన్నం రెండు గంటల వరకు నాగదేవతకు, సుబ్రహ్మణ్యస్వామికి పాలతో అభిషేకించి నిర్వహించారు. పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు పూజకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రష్టి గుజ్జుపు రవీందర్ రావు, విజయ లక్ష్మి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ర్యాలీకి రహ్మత్ నగర్ డివిజన్ నుండి భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు



జూబ్లీహిల్స్ నవంబర్ 05 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ జరిగిన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ర్యాలీలో సమన్వయకర్త సిఎన్ రెడ్డి నేతృత్వంలో రహ్మత్ నగర్ డివిజన్ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు కాంగ్రెస్ పార్టీకి తమ ఉత్సాహాన్ని మరియు మద్దతును ప్రదర్శించడంతో గణనీయమైన సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోఆర్డినేటర్ సీఎన్ రెడ్డిలు ప్రసంగించిన శోభాయాత్ర ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో ప్రారంభమైంది అనంతరం రాహుల్ గాంధీ ర్యాలీలో పాల్గొనేందుకు ప్రచార రథం (రథం) ఎక్కారు ఈ భారీ బలప్రదర్శన తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ బలమైన ఉనికిని తెలియజేస్తోంది రాహుల్ గాంధీ పర్యటన ఈ ప్రాంతంలో పార్టీకి మద్దతును పెంచుతుందని భావిస్తున్నారు రాహుల్‌గాంధీ సారథ్యంలో తెలంగాణలో బలమైన పునాదిని సద్వినియోగం చేసుకోవాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది.

# రైతులు దళారుల చేతుల్లో... మోసపోవద్దు...

**- ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోండి..**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలు.. ఏర్పాటు..**



చర్ల నవంబర్5( నిజం న్యూస్) రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దని తమ ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సత్యనారాయణపురం సొసైటీ అధ్యక్షులు మందపాటి అచ్చుత శ్రీనివాస రాజు. చర్ల సొసైటీ అధ్యక్షులు పరుచూరి రవికుమార్ మంగళవారం రైతులను కోరారు సత్యనారాయణపురం సొసైటీ పరిధిలోని తేగడ. సిన మిడిసి లేరు. ముమ్మడివరం. ఆర్ కొత్తగూడెం. కుదునూరు. మామిడిగూడెం. పులి గుండాల. కుర్నపల్లి. చర్ల సొసైటీ పరిధిలో చర్ల దోసెల్లపల్లి ఉప్పరిగూడెం. కొయ్యూరు. లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఏ గ్రేడ్ రకం.రూ 2.320. బి గ్రేడ్ రకం. రూ2.300. సన్నధాన్యానికి క్వింటాలకు రూ. 500. రూపాయలు బోనస్ ప్రభుత్వం ప్రకటించినట్లు సత్యనారాయణపురం. చర్ల సొసైటీ సీఈఓ లు. దొడ్డి రామచంద్ర ప్రభు. ఎస్ కే జిలానీ రైతులకు సూచించారు. రైతులు ఏ ఈ ఓ నుండి టోకెన్. పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్. బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్. ఆధార్ కార్డు జిరాక్స్. జతపరిసి ఓటిపి మొబైల్ ను తమ వెంట తీసుకొని రావాలని సూచించారు

# వర్గ పోరాటాలు నిర్మించడమే అమరజీవి



**- కామ్రేడ్ బత్తుల భీష్మారావుకు మనమిచ్చే ఘన నివాళి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

భద్రాచలం నవంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ప్రజా పోరాటాలు వర్గ పోరాటాలు నిర్మించడమే అమర జీవీ కామ్రేడ్ బత్తుల భీష్మారావు కు మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు కామ్రేడ్ బత్తుల భీష్మారావు 39వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన సిపిఎం కార్యాలయం నందు జరిగింది. ముందుగా కామ్రేడ్ భీష్మారావు చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం ఉమ్మడి నియోజకవర్గంలో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన కామ్రేడ్ బత్తుల భీష్మారావుని ఆనాటి నరహంతక నక్సలైట్ గూండాలు దారికాచి హత్య చేసి సంపారని అన్నారు. సైదాంతికంగా ఎదుర్కోలేని నక్సలైట్లు ప్రాణాలు తీయడం ద్వారా ప్రజాఉద్యమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నం చేశారని అన్నారు.అమరవీరులు అందించిన ఎర్రజెండాను ముందుకు తీసుకు పోవాలని, విస్తృతంగా ప్రజా పోరాటాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని అదే కామ్రేడ్ భీష్మారావు కి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్,పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వీ.ఆర్.పురం మండలం జీడిగుప్ప గ్రామం వెళ్లి వస్తున్న తరుణంలో ఆనాటి పాలక పార్టీ సహకారంతో నక్సలైట్ గుండాలు దారి కాచి సిపిఎం నాయకుల పై దాడి చేశారని ఈ దాడిలో కామ్రేడ్ భీష్మారావు అక్కడికక్కడే మృతి చెందగా,కామ్రేడ్ బండారు చందర్ రావు ఉస్మానియా ఆసుపత్రిలో వైద్యం పొందుతూ 38 రోజులు అనంతరం మరణించారని అన్నారు. ఈ దాడిలో ఎమ్మెల్యేలు గా పనిచేసిన కామ్రేడ్ కుంజా బొజ్జి, కామ్రేడ్ సున్నం రాజయ్య గార్లును తీవ్రంగా గాయపరిచారని అన్నారు. అనేకమంది అమరవీరుల రక్త తర్పణతో భద్రాచలం డివిజన్ సిపిఎం ఉద్యమం నిర్మితమైందని, అమరవీరుల ఆశయాలను పునికి పుచ్చుకొని సిపిఎం ఉద్యమాన్ని నిలబెట్టుకోవడం, బలోపేతం చేసుకోవడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి కె బ్రహ్మాచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, యు జ్యోతి, నకిరిక%శీ%టి నాగరాజు,ఎ,రత్నం, సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్ నారాయణ, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్,అజయ్ కుమార్,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అచ్చ సూరమ్మకి న్యూడెమోక్రసీ నివాళి

**- సూరమ్మ భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ**

**- జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి రమేష్**



తిరుమలాయపాలెం నవంబర్ 5 నిజం చెప్పుతం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం గ్రామం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాలేరు డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య గారి తల్లి అచ్చా సూరమ్మ గారు అనారోగ్యంతో ఈరోజు తెల్లవారుజామున మరణించడం జరిగింది ఆమె భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ఎమర్జెన్సీ కాలంలో న్యూడెమోక్రసీ దళాలకు కామ్రేడ్ మాధవరెడ్డి నాయకత్వాన సాగిన ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉంటూ పరోక్షంగా సహకారం అందించిన దానిలో ముఖ్యపాత్ర సూరమ్మ పోషించిందని అన్నారు సూరమ్మ కుటుంబం మొత్తం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీతో ఉండటం ఆమె ఐదుగురు కుమారులు నేటి వరకు పార్టీలోనే కొనసాగుతున్నారని ఆమె పెద్ద కుమారుడైన అచ్చ ఉప్పలయ్య సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కమిటీ సభ్యులు గా అఖిల భారత రైతు కూలి సంఘం (ఏ ఐ కే ఎం ఎస్ ) జిల్లా నాయకులుగా కొనసాగుతున్నారని కుటుంబ సభ్యులందరినీ విప్లవోద్యమం వైపు మళ్ళించిన సూరమ్మకి జీవితం ఆదర్శమని ఆమె మరణం గ్రామానికి తీవ్ర నష్టమని వారు అన్నారు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ మరియు తిరుమలయపాలెం మండల కమిటీ తరఫున విప్లవ సంతాపాన్ని మరియు కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు వీరస్వామి,పోలెపొంగు నాగయ్య,శ్రీనివాసరెడ్డి,రామగిరి రంగయ్య,కుటుంబ సభ్యులు వీరయ్య,లింగయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

# సఖిజాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో భద్రాచలంలో ధర్నా

**- నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**




భద్రాచలం నవంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో సఖి జాతీయ మహిళా మండలి సభ్యురాలు జమున ఆమె భర్త సూర్య ప్రకాష్ పై వంశీ అని త్రాగుబోతు, ఉన్మాది అర్ధరాత్రి 12 గంటలకు రాళ్లతో దాడి చేసి గాయపరచిన సంఘటనకు నిరసనగా మంగళవారం భద్రాచలంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది జమున ఆమె భర్త సూర్యప్రకాష్ పై విచక్షణ రహితంగా దాడి చేస్తున్న సమయంలో జమున, ఆమె భర్త సూర్యప్రకాష్ మన సఖి నేషనల్ కమిటీ సభ్యులు అయిన కుంజా రమాదేవి, కొమరం సత్యవతి లకు ఈ విషయము తెలియజేయడం జరిగిందిమన నేషనల్ కమిటీ సభ్యులు కుంజా రమాదేవి, కొమరం సత్యవతి వెంటనే సంఘటన ప్రాంతానికి తరలి వెళ్లగా వారిపై కూడా వంశీ అనే త్రాగుబోతు, ఉన్మాది దాడి చేయడం జరిగింది అర్ధరాత్రి 12 గంటలకు ఈ విధంగా దాడి చేయడం వల్ల అదృష్టవశాత్తు మన సోదరీమణులు ప్రాణాల నుంచి బయటపడడం జరిగింది. అటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించి జైలుకు పంపించాలని సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు మూడేళ్ల బాలికపై కూడా అత్యాచారాలు జరుగుతున్న కఠినంగా చట్టాలు భారతదేశంలో లేకపోవడం వల్ల వెంటనే మహిళలను రేప్ చేసిన వాళ్ళు, కిరాతకంగా చంపిన వాళ్ళు బయటకు వస్తున్నారు. పటిష్టమైన మహిళా చట్టాలు భారత దేశంలో రావాలి అని నేషనల్ ఫౌండర్ అండ్.చైర్మన్.నరాలసత్యనారాయణ తెలియజేశారుజమున అతని భర్త సూర్యప్రకాశ్ పై దాడి చేసిన వంశీ అనే ఉన్మాదిపై, తాగుబోతు బై భద్రాచలం పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయించి వారికి సఖీ జాతీయ మహిళా మండలి అండగా నిలబడడం జరిగిందిమహిళలపై దాడి చేయాలన్న, మహిళలను కించపరిచే విధంగా ప్రవర్తించాలన్న పటిష్టమైన చట్టాలు వస్తేనే సమాజంలో మార్పు వస్తుంది. సింగపూర్లో, దుబాయిలో మహిళలపై దాడి చేసిన, రేప్ చేసిన వెంటనే పబ్లిక్ లో ఉరి తీసే చట్టాలు భారతదేశంలో కూడా రావాలి. ఇప్పుడే మహిళలకు న్యాయం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కొమరం సత్యవతి, కుంజా రమాదేవి, యాసమ్ ఈశ్వరమ్మ, సోడే రత్తమ్మ, హేమలత, కొమరం నిర్మల, జమున, దేవి, మాధురి, లక్ష్మీ బాయి, సుజాత, స్వరూప, మంగాదేవి, పిల్లి సంధ్య, షేక్ సాహిన్, ఇటికాల మాధవి తదితర మహిళా సోదరీమణులు 60 మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పంచాయతీ కార్మికుల కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్.**



భద్రాచలం నవంబర్ 5( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం 12వ తేదీన జరిగే కలెక్టరేట్ ధర్నా లో ప్రతి పంచాయతీ కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ నర్సారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కాపుల రవి అధ్యక్షతన జరిగిన పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డిలు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించకుండా వాయిదా వేయగా నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కూడా సంవత్సరం పూర్తిగా వస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల నిమ్మక నీరెత్తినట్టు వ్యవహా రి ఇస్తుందని ఎన్నికల ముందు జరిగిన 34 రోజుల నిరవధిక దీక్షలో పాల్గొన్న ఆనాటి కాంగ్రెస్ నాయకులు నేటి ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మేము అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికుల సమస్యలన్నీ సమగ్రంగా పరిశీలిస్తామని పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడువాటినిమరిచిపోయినటువంటి పరిస్థితి కనపడుతున్నదని రేపు జరిగే జిల్లా కలెక్టర్ ధర్నాన్ని జయప్రదం చేయాలని అలాగే ఈ నెల 12వ తేదీనములుగులోసీతక్క మంత్రి ఇంటి ముందు జరిగే ధర్నాను కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ప్రధానంగా కార్మికులు కనీస వేతనం 26,000 అమలు కావటం లేదని పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం అందరికీ కల్పించబడటం లేదని అర్హులైన వారిని పర్మినెంట్ చేస్తామని పని భద్రత కల్పిస్తామని మల్టీపర్పస్ డ్యూటీలు ఎత్తివేస్తామని అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడం లేదని దీన్ని నిరసిస్తూ జరిగే ధనాన్ని జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి గ్రామపంచాయతీ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# సారపాక లో వాహన తనిఖీలు చేపట్టిన బూర్గంపాడు పోలీసులు

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు.**

**- పాలవంచ సీఐ వినయ్ కుమార్ సారధ్యంలో.**

**- బూర్గంపాడు ఎస్ఐ రాజేష్.**



భద్రాచలం నవంబర్ 5 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం సారపాకలో లో పెండింగ్ చలానాలు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు బూర్గంపాడు పోలీసులు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ మీ వాహనాలకు పెండింగ్లో ఉన్న చలానాలు కట్టాలని అదేవిధంగా మందు తాగి డ్రైవ్ చేయొద్దని ఒకవేళ మందు తాగి డ్రైవింగ్ చేస్తే జరగరానిది, ఏదైనా జరిగితే, మీ కుటుంబ సభ్యులకు దిక్కెవ్వరని, ఆలోచించి వాహనాలు నడపాలని, యువత వాహనాలు రాష్ డ్రైవింగ్ చేయవద్దు అనికంపల్సరీ హెల్మెట్ ధరించాలి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి మీ ద్విచక్ర వాహనాలకు కాగితాలన్నీ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి, యువత మద్యానికి, బానిసలు కావద్దని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని మంచి ఉద్యోగం తెచ్చుకొని మీ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని యువతకు సందేశం ఇచ్చారు.అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే వచ్చి రాని డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కావున మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు ఎస్ఐ రాజేష్.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# బిబిసీకి శాశ్వత పనులు తక్షణమే చేపట్టాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ నాయకులు కొంగర భాస్కరరావు.**



బోనకల్: నవంబర్ 5. నిజం చెపుతాం: బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు తాత్కాలిక మరమ్మత్తులు కాకుండా శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గ్రామ నాయకులు కొంగర భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముష్టికుంట్ల పరిధిలోని బిబిసీని రైతులు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్ తో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అధికారులు మూడవ లైన్ నిర్మాణంలో భాగంగా వారి సౌకర్యం కోసం కాలువపై డ్రాపును కూల్చివేశారని అన్నారు. ఎన్ఎస్పీ, రైల్వే అధికారులు కెనాల్ పై తాత్కాలిక పనులు చేపడతామని, కొద్దిరోజుల్లో పనులు ప్రారంభిస్తామనడం బాధాకరమని అన్నారు. 800 మంది పైగా రైతులు ఇప్పటికే వ్యవసాయ భూములను మొక్కజోన్న సాగుకు సిద్ధం చేసుకున్నారని, యుద్ధ ప్రాతిపాదికన శాశ్వత పనులు చేపట్టి రైతులకు నీరు అందించాలని కోరారు. ఎన్ఎస్పీ, రైల్వే అధికారులు సమన్వయంతో తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించి శాశ్వత పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పనుల్లో వందలమంది రైతులు భాగస్వామ్యులవుతామని, పనుల్లో పాలుపంచుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ నాయకులు దొప్ప ప్రసాద్, పండగ సర్వకృష్ణ, జానపాటి నాగేశ్వరరావు, ఆవుల వెంకటకృష్ణ, దారగాని రామారావు, కొండ సీతారాములు, షేక్ అబ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఎస్ టి ఓ

**- కార్యాలయం ముందు పెన్షనర్ల ధర్నా-మెమోరాండం సమర్పణ.**




భద్రాచలం నవంబర్ 5 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులసమస్యలుపరిష్కరించాలనికోరుతూతెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం ది 5 11 20 24న భద్రాచలం సబ్ ట్రెజరీ అధికారి కార్యాలయం ఎదుట ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు కె ఎస్ ఎల్ వి ప్రసాద్ చల్లగుల్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సమస్యలతోకూడినమెమోరాండమును ఏ టి ఓ విష్ణు రావు, ఎస్ టి ఓ టి సుభద్ర గార్లకు అందజేసి మెమోరాండంను ముఖ్య కార్యదర్శి తెలంగాణ ప్రభుత్వము కి పంపించవలసినదిగా కోరారు.ఈ ధర్నాను ఉద్దేశించి అధ్యక్షులు బందువెంకటేశ్వరరావుమాట్లాడుతూ ఈ కుబేరులో పెండింగులో ఉన్న అన్ని రకాల ఏరియర్స్ బిల్లులను వెంటనే చెల్లించాలని. పి ఆర్ సి రిపోర్టును తెప్పించుకొని వెంటనే పిఆర్సిని అమలు చేయాలన్నారు.జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యు టేషన్ను కోర్టుకు పోయిన వారికే కాకుండా జనరలైజ్ చేసి కోర్టుకు పోని వారికి కూడా వర్తింపచేయాలన్నారు. కమ్యూటేషన్ వాల్యు ఆఫ్ పెన్షన్ ని 15 సంవత్సరాలు కాకుండా 12 సంవత్సరాలకు రీస్టోర్ చేయాలన్నారు.ఈ ధర్నాకు సౌహార్ధ ప్రతినిధులుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ నాయకులు కొత్తగూడెం జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు డెక్క నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గగ్గూరిబాలకృష్ణ,ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ గార్లు హాజరై సత్వరమే సమస్యలు పరిష్కరించాలన్నారు. ధర్నాకి ముందు పెన్షనర్ల భారీ ప్రదర్శనముందుగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ నాయకులు సుబ్బయ్య చౌదరి, రాజబాబు,విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం,టీవీ చలం, దీకొండ వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, శివ ప్రసాద్. విష్ణు మొలకల బదరీనాథ్. పోట్టా బత్తుల సత్యనారాయణ. తోట నాగేశ్వరరావు తదితరుల నాయకత్వంలో ప్రదర్శన నిర్వహించారు ఈ ప్రదర్శనలో పెన్షనర్ల యొక్క సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులు చేత పట్టి నినదించారు.ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ, అన్నపూర్ణాదేవి, సుందర నవమని, చంద్రావతి, ఉమాదేవి, వీ రంగయ్య, పుప్పాల నరసింహారావు తదితరపెన్షనర్లనాయకులుపాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి లో డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న బి యన్ ఆర్ కి



**- ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు**

భద్రాచలం నవంబర్ 5 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ యు.ఎస్.వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయస్థాయి లో వివిధ రంగాలలో నిష్ణాతులైన వ్యక్తులకు 4/11/2024 హైదరాబాద్ లో అతిరథ మహారథుల చేతులమీదుగా డాక్టరేట్ పురస్కారాలను ప్రధానోత్సవం చేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి యన్ ఆర్ ని ఎంపికచేయడం మాకెంతో సంతోషం గా ఉంది.బి యన్ ఆర్ ఏజెన్సీ ప్రాంతం లో గత 30 సంవత్సరాలుగావిద్యారంగంలో విశేష కృషి చేసి వేలాది మంది విద్యార్థుల ఉన్నతికి మార్గ దర్శి అయిన మహోన్నత వ్యక్తి రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు ను, ఉత్తమ గురువుగా గురుబ్రహ్మ అవార్డు ను, ఉత్తమ ఉపాధ్యాయులుగా బంగారు నంది అవార్డు అందుకున్న బి ఎన్ ఆర్ నేడు ఆయన చేసిన కృషికి ఫలితంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపుని పొంది డాక్టరేట్ పురస్కారాన్ని" అందుకున్న సందర్భం గా బి యన్ ఆర్ ని బ్రిలియంట్ విద్యాసంస్థల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు, శాలువా, పూలమాల లుతోసన్మానించిఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. మున్ముందు కూడా ఎన్నో అత్యున్నత పురస్కారాలను పొందాలని కోరుకుంటూ ప్రేమతో అభినందనలు.తెలియజేస్తున్న నలజాల సత్యనారాయణ మోటివేషన్ ల్ స్పీకర్ విష్ణు మూర్తి,ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.